# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | ఆదివారం, 28 - జూలై - 2024 | సంపుటి : 16 | సంచిక : 05 | పేజీలు 07 | వెల : 6/-


## దశ దిశలేని కాంగ్రెస్ పాలన..

- వాస్తవాల విస్మరణ.. అవాస్తవాల విస్తరణలా బడ్జెట్
- ఆరు గ్యారెంటీలకు కేటాయింపులేవి?
- రుణమాఫీపై పూటకో మాట చెబుతున్నారు
- ఎక్సైజ్ ఆదాయం పెరగడానికి ఏం చేస్తారు?
- భూముల అమ్మకంలో ద్వంద్వ వైఖరి : హరీశ్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం దశ దిశ లేని పాలన సాగిస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు అన్నారు. అధికారంలోకి వచ్చి 8 నెలలు అవుతున్నా.. ఒక విజన్, విషయం లేకుండాపోయిందని విమర్శించారు. ఎంతసేపూ బీఆర్ఎసను నిందించడమే పనిగా పెట్టుకున్నారని, తమ పేరు చెప్పుకొని ఎన్ని రోజులు బతుకుతారని మండిపడ్డారు. శనివారం శాసన సభలో 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను వార్షిక ఆదాయ-వ్యయ పట్టికపై సాధారణ చర్చను బీఆర్ఎస్ తరపున హరీశ్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, " బీఆర్ఎసను తిట్టిపోసేలా, రాజకీయ కరపత్రంలా బడ్జెట్ ఉంది. ఫార్ములేషన్ ఆఫ్ పాలసీ కన్నా హ్యూమిలియేషన్ మీదే దృష్టి పెట్టారు" అని విమర్శించారు. 2014లో తలసరి ఆదాయంలో తెలంగాణ 11వ స్థానంలో ఉంటే.. పదేళ్ల పాలన ఫలితంగా అగ్రస్థానంలో నిలిచిందని చెప్పారు. రూ.4 లక్షలు లేని జీఎసడీపీని రూ.14 లక్షలకు తీసుకెళ్లామని, అన్ని రంగాలకు సరిపడా కరెంట్ ఇచ్చామని తెలిపారు. గతంలో సీఎం, మంత్రుల మీటింగ్ జరుగుతుంటే పోలీసులు రక్షణగా ఉండేవారని, కానీ.. ఇప్పుడు కరెంటు వాళ్లు జనరేటర్లతో కాపలా ఉంటున్నారని ఎద్దేవా చేశారు. ఇక రూ.4 వేల పింఛన్

మిగతా 7లో..

## ఓల్డ్ సిటీ కాదు.. ఒరిజినల్ సిటీ..

- జేబీ మోడల్‌లో మెట్రోను నిర్మిస్తాం
- పాత దోస్తును ఎమ్ఐఎమ్ పదేండ్లు నమ్మినా మోసమే చేసిండు
- మేము నాలుగేండ్లలోనే పూర్తి చేస్తాం : అసెంబ్లీలో సీఎం రేవంత్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పాతబస్తీ మెట్రో నిర్మాణాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ మెట్రో నిర్మాణంపై చేసిన వ్యాఖ్యలపై సీఎం స్పందిస్తూ పాతబస్తీ అంటే ఓల్డ్ సిటీ కాదు.. అది ఒరిజినల్ సిటీ అని వ్యాఖ్యానించారు. అప్పట్లో సీఎం వైస్సార్, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా జైపాల్ రెడ్డి వయబుల్ గ్యాప్ ఫండ్(విజీపీ) రూ. 16 00 కోట్లు తీసుకువచ్చి హైదరాబాద్ మెట్రో నిర్మాణానికి కషి చేశారని తెలిపారు. శనివారం అసెంబ్లీలో బడ్జెట్ చర్చలో ఎంఐఎం శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడుతుండగా సీఎం చర్చలో జోక్యం చేసుకున్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఓల్డ్‌సిటీకి మెట్రో రైల్ అందుబాటులోకి తీసుకురాలేదని సీఎం అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పాత బస్తీ మెట్రోకు శంఖుస్థాపన చేశామన్నారు. రెండో దశలో 78 కి.మీ మెట్రో ప్రాజెక్టు కోసం కేంద్రానికి నివేదిక సమర్పించామన్నారు. నాలుగేండ్లల్లో ఓల్డ్ సిటీ మెట్రో పనులు పూర్తి చేసే బాధ్యత తమదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎల్అండ్‌టీపై పాతబస్తీ మెట్రో విషయమై తీవ్ర ఒత్తిడి తెచ్చామన్నారు. పనులు చేస్తారా ? లేక చంచల్‌గూడ లేదా చర్లపల్లి జైలుకుపోతారా అని గట్టిగా చెప్పాల్సి వచ్చిందన్నారు. జూబ్లి హిల్స్, బంజారాహిల్స్, హైటెక్‌సీటీలో ఉండేవాళ్లకు మెట్రో అవసరం లేదనీ, ఎక్కడ ట్రాఫిక్ ఎక్కువగా

మిగతా 7లో..

## సూర్య సూపర్ షో




- ధనాధన్ అర్ధసెంచరీతో విజృంభణ
- రాణించిన పరాగ్, అక్షర్, అర్ష్‌దీప్
- శ్రీలంకపై భారత్ ఘన విజయం

**పల్లెకెలె(శ్రీలంక):** సూర్యకుమార్, గౌతం గంభీర్ శకానికి అద్భుత ఆరంభం లభించింది. టీ20 ప్రపంచ చాంపియన్ హోదాలో భారత్..శ్రీలంకపై ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకుంది. శనివారం జరిగిన తొలి టీ20 పోరులో టీమ్‌ఇండియా 43 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0తో ముందంజ వేసింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 213/7 స్కోరు చేసింది. కొత్త కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (26 బం తుల్లో 58, 8ఫోర్లు, 2సిక్స్‌లు) , రిషబ్ పంత్ (33 బంతుల్లో 49, 6ఫోర్లు, సిక్స్), యశస్వి జైస్వాల్(21 బంతుల్లో 40, 5ఫోర్లు, 2సిక్స్‌లు) విజృంభించారు. ఓపెనర్లు జైస్వాల్, శుభ్‌మన్ గిల్(34) మెరుగైన శుభారంభాన్నిచ్చారు. రోహిత్‌శర్మ, విరాట్ కోహ్లీ లేని లోటు కనిపించకుండా లంక బౌలర్లపై ఆది నుంచే బ్యాట్లు ఝులిపించారు. వీరిద్దరు కలిసి తొలి వికెట్‌కు 74 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. అయితే వీరిద్దరు బంతి తేడాతో నిష్క్రమించడంతో జట్టు ఒకింత ఒత్తిడిలోకి వెళ్లింది. ఈ తరుణంలో కెప్టెన్ సూర్యకుమార్, పంత్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. ముఖ్యంగా మిస్టర్ 360 తనదైన శైలిలో షాట్లు ఆడుతూ లంక బౌలర్లకు చుక్కలు చూపెట్టాడు. పిచ్‌పై బంతి పడటం ఆలస్యం స్టాండ్‌లోకి పం పిస్తూ స్కోరుబోర్డును పరిగెత్తించాడు. ఈ క్రమం లో అర్ధసెంచరీ మార్క్ అందుకున్నాడు. హార్దిక్ (9), పరా గ్(7), రింకూసింగ్(1) స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు. పతిరణ(4/40)నాలుగు వికెట్లు తీశాడు. ఆ తర్వాత లక్ష్యఛేదనకు దిగిన లంక 19.2 ఓవర్లలో 170 పరుగులకు ఆలౌటైంది. నిస్సనక(79), కుశాల్ మెండిస్ (45) ఆకట్టుకోగా, మిగతావారు ఘోరంగా విఫలమయ్యారు. పరాగ్ (3/5), అర్ష్‌దీప్‌సింగ్ (2/24), అక్షర్‌పటేల్ (2/38) రాణించారు. సూర్యకు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది. ఇరు జట్ల మధ్య ఆదివారం రెండో టీ20 పోరు జరుగనుంది.

## వికసిత్ భారత్‌లో రాష్ట్రాలే కీలకం

- ప్రపంచానికి ఆకర్షణగా దేశ మానవ వనరులు
- యువతను నైపుణ్యాలు కలిగిన వారిగా మార్చాలి
- ఈ దశాబ్దంలో అనేక మార్పులు
- నిటి ఆయోగ్ సమావేశంలో ప్రధాని మోడీ
- ఎన్‌డీఏ ముఖ్యమంత్రులు నితీష్ కుమార్, రంగస్వామి డుమ్మా
- ఎనిమిది మంది ప్రతిపక్ష పార్టీల సీఎంలు గైర్హాజరు
- మమత బెనర్జీ వాకౌట్
- భవిష్యత్‌లోనూ ఈ సమావేశానికి రానని ప్రకటన





**న్యూఢిల్లీ :** ఇండియా యువశక్తితో నిండిన దేశమని, దేశ మానవ వనరులు యావత్ ప్రపంచానికి ఆకర్షణగా నిలిచాయని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారు. విక్షిత్ భారత్ 2024 విజన్‌ని ముందుకు తీసుకెళ్లేందుకు నిటి ఆయోగ్ తొమ్మిదో పాలక మండలి సమావేశం శనివారం నాడిక్కడ రాష్ట్రపతి భవన్ లోని కల్చరల్ సెంటర్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగింది. విక్షిత్ భారత్ 2047లో విజన్ డాక్యుమెంట్ కోసం అప్రోచ్ పేపర్‌పై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ దేశ యువతను నైపుణ్యాలు కలిగిన మానవ వనరులుగా మార్చాల్సిన అవసరం ఉందని చెప్పారు. నైపుణ్యాలు, పరిశోధనలు, సరికొత్త ఆవిష్కరణలు, ఉద్యోగాలకు అవసరమైన పరిజ్ఞానం ఇప్పుడు చాలా అవసరమన్నారు. అన్ని రాష్ట్రాల సమిష్టి కృషితో వికసిత్ భారత్ - 2047 సాధించగలమన్నారు. 'మన కలలను మనం నెరవేర్చుకోగలం. అభివృద్ధి చెందిన రాష్ట్రాలు అభివృద్ధి చెందిన దేశాన్ని తయారు చేస్తాయి. ఈ దశాబ్దం అనేక మార్పులను చూస్తుంది. సాంకేతికంగా, జియో-పొలిటికల్, అవకాశాల పరంగా ఈ మార్పులుంటాయి' అని చెప్పారు. దేశం ఈ మార్పులను అవకాశాలుగా మలచుకోవాలని, అందుకు విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి ఇదే తొలి మెట్టు అవుతుందని అభిప్రాయపడ్డారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ అనేది ప్రతి భారతీయుడి ఆశయమని అన్నారు. అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను రూపొందించేందుకు సరైన దిశలోనే పయనిస్తున్నామని చెప్పారు. రాష్ట్రాలు, ప్రజలతో నేరుగా అనుసంధానమై ఉన్నందున, ఈ లక్ష్యాన్ని సాధించడంలో క్రియాశీల పాత్ర పోషిస్తాయని వివరించారు. నిటి ఆయోగ్ పాలక మండలి 9వ భేటీలో మోడీ ప్రసంగించారు. వందేండ్లలో ఒకసారి వచ్చే మహమ్మారిని ఓడించామని గుర్తు చేశారు. మన ప్రజలు ఉత్సాహం, విశ్వాసంతో ఉన్నారన్నారు.

మిగతా 7లో..

## రాష్ట్ర గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ

- ఉత్తర్వులు విడుదల చేసిన రాష్ట్రపతి భవన్
- ఇంచార్జి గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ మహారాష్ట్రకు..
- బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షుడిగానూ సేవలు
- రాజకుటుంబ నేపథ్యం.. అయోధ్య ఉద్యమంలో పాత్ర
- దేశవ్యాప్తంగా ఆరు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు

**న్యూఢిల్లీ :** తెలంగాణ గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ నియమితులయ్యారు. త్రిపుర మాజీ ఉప ముఖ్యమంత్రి అయిన ఈయన.. ప్రస్తుత ఇంచార్జి గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ స్థానంలో రానున్నారు. రాజ కుటుంబానికి చెందిన జిష్ణుదేవ్ 1957 ఆగస్టు 15న జన్మించారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులున్నారు. 1990ల ప్రారంభంలో బీజేపీలో చేరారు. అయోధ్య రామ జన్మభూమి ఉద్యమంలో పాల్గొన్నారు. 2018-23 మధ్య ఉప ముఖ్యమంత్రిగా, త్రిపుర బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షుడిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. కాగా, తెలంగాణతో పాటు దేశంలోని ఆరు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమిస్తూ రాష్ట్రపతి భవన్ శనివారం అర్ధరాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. మరో మూడు రాష్ట్రాల గవర్నర్లను వేరే రాష్ట్రాలకు బదిలీ చేశారు. హరిబాబు కిషన్‌రావ్ బాగ్డే (రాజస్థాన్), ఓం ప్రకాశ్ మాథుర్ (సిక్కిం), సంతోష్ కుమార్ గాంగ్వార్ (జారండ్), రమెన్ దేఖా (ఛత్తీసగఢ్), సీహెచ్ విజయశంకర్ (మేఘాలయ)లను గవర్నర్లుగా నియమించింది. కాగా, ప్రస్తుతం జారండ్ గవర్నర్‌గా తెలంగాణ అదనపు బాధ్యతలతో ఉన్న సీపీ రాధాకృష్ణన్‌ను మహారాష్ట్ర గవర్నర్‌గా పంపారు. అసోం గవర్నర్ గులాబ్ చంద్ కఠారియాను పంజాబ్ గవర్నర్‌గా, కేంద్రపాలిత ప్రాంతం చండీగఢ్ అడ్మినిస్ట్రేటర్‌గా నియమించారు. సిక్కిం గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్యను అసోం గవర్నర్‌గా పంపుతూ.. మణిపూర్ అదనపు బాధ్యతలు అప్పగించారు.





జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
28-07-2024
2

## రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగ అభివృద్ధిని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేస్తాం**

**పి.డి.ఎస్.యు.యూనివర్సిటీల జాతీయ కన్వీనర్ ఎస్.నాగేశ్వరరావు**



టైమ్స్ఆఫ్ వార్త-ఖమ్మం

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో విద్య రంగానికి సరిపడా నిధులు కేటాయించకుండా విద్యారంగా అభివృద్ధిని రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, విద్య రంగాన్ని పరిరక్షించుకోవడానికి విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధం కావాలని పి.డి.ఎస్.యు. యూనివర్సిటీల జాతీయ కన్వీనర్ ఎస్.నాగేశ్వర్ రావు విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ ఆఫీసులోనీ రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు పి.రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి విచ్చేసిన ఎస్.నాగేశ్వర్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా విధ్వంసానికి గురైన విద్యారంగాన్ని గాడిలో పెట్టి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ నేతృత్వంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి అరకొరగా 7.3% నిధులు కేటాయించడం విద్యారంగాన్ని విస్మరించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం లోని విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలలో విద్యా ప్రమాణాలు దెబ్బతిని పూర్తి సంక్షోభంలో కూరుకుపోయిందనీ అన్నారు. విద్యారంగానికి కేటాయించిన నిధులు విద్యాసంస్థల నిర్వహణకు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది జీతభత్యాలకు మాత్రమే సరిపోతాయి. తప్ప విద్యారంగ నాణ్యత ప్రమాణాలు, పరిశోధనల అభివృద్ధికి ఏమాత్రం సరిపోవని అన్నారు. గత మూడు సంవత్సరాలుగా విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్, మెస్, కాస్మోటిక్ చార్జీలు తక్షణమే విడుదల చేయాలని, స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్స్ కు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ రెసిడెన్షియల్స్ కు స్వంత భవనాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలకు నిలయాలుగా మారిన ప్రభుత్వ యూనివర్సిటీలు, కళాశాలలు, సంక్షేమ హాస్టల్స్, గురుకులాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతగా ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. లేనియెడల విద్యార్థి పోరాటాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.ఆజాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, కాంపాటి పృధ్వి, సహాయ కార్యదర్శి ప్రవీణ్, కోశాధికారి సురేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేష్, సుమంత్, గణేష్, అనిల్, నరేందర్, సతీష్, తిరుపతి, రాకేష్, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ పదోన్నతులపై వెళ్తున్న

**టీచర్ల వీడ్కోలు సన్మాన సమావేశం ఘనంగా నిర్వహించిన గ్రామ పెద్దలు.**



టైమ్స్ ఆఫ్ వార్త-వలిగొండ

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని వేములకొండ గ్రామం లో జిల్లా పరిషత్ పాఠశాలలో టీచర్లు ట్రాన్స్ఫర్ అయినవారు హిందీ పండితులు గులాం జిలాని సారు సోషల్ పండితులు గండపాక యాదగిరి సారు మరియు ఎం మనోహర్ సారు మల్లేష్ సారు ట్రాన్స్ఫర్ అయిన సందర్భంగా వారికి గ్రామ పెద్దలు జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు హెడ్మాస్టరు కలసి జ్ఞాపకార్థంగా మెమొంటో అందజేస్తూ సాధారణ వీడ్కోలు సన్మాన కార్యక్రమం శాలువాతో ఘనంగా సత్కరించినారు కార్యక్రమంలో ఉపాధ్యాయ టీచర్లు బృందం మరియు విద్యార్థులు గ్రామ పెద్దలు రాములు గౌడ్ వేల్పుల వెంకటేశం రసూల్ పాల్గొన్నారు

## గుండెపోటుతో ఏఎస్ఐ మృతి

**విధి నిర్వహణలో ఉండగా వచ్చిన గుండెపోటు**





టైమ్స్ ఆఫ్ వార్త-చంద్రుగొండ

చంద్రుగొండ ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న ఉబ్బన శ్రీనివాసరావు (60) గుండెపోటుతో మృతి చెందారు.. చంద్రుగొండ ఎస్సై గంజి స్వప్న వారి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... చంద్రుగొండ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఉబ్బన శ్రీనివాసరావు శుక్రవారం అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ పర్యటనలో ఆయన బందోబస్తులో ఉండగా ఉన్నట్లుండి ఒక్కసారిగా కింద పడిపోయారు. అది గమనించిన పోలీసులు వెంటనే అతన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం ఖమ్మంలోని అభయా ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్య అందించారు. శుక్రవారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతుడికి భార్య విజయ్ కుమారి ఇద్దరు సంతానం ఉన్నారు. ఏఎస్ఐ మరణ వార్త తెలుసుకున్న కొత్తగూడెం డి.ఎస్.పి ఎస్కే అబ్దుల్ రెహమాన్, జూలూరుపాడు సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ ఎం ఇంద్రసేనారెడ్డి, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, ఎస్సైలు జి స్వప్న, చంద్రశేఖర రావు, చంద్రుగొండ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్, హోం గార్డ్స్, పోలీస్ స్టేషన్ సిబ్బంది, పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. శ్రీనివాస రావు అంత్యక్రియలు వారి స్వగ్రామం కల్లూరులో నిర్వహించారు.

## ఊర పండగ ఔన్నత్యాన్ని, సంస్కృతి అద్దం పట్టేలా రూపకల్పన చేయడం అభినందనీయం

**ఊర పండగ.. ఊరంతా పండగ ఆడియో ఆవిష్కరణలో మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

ఊర పండగ ఔన్నత్యాన్ని, ఇందూరు సంస్కృతి సాంప్రదాయాలను అద్దం పట్టేలా ఊర పండగ పాటను రూపకల్పన చేయడం అభినందనీయమని సర్వసమాజ్ అధ్యక్షుడు, నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం సిర్ణపల్లి గడిలో బోనం ఎత్తింది తల్లి చూడు.. బోనం తీసింది చెల్లి చూడు..!! బోనం ఎత్తింది అమ్మ చూడు.. బోనం తీసే పెద్దమ్మ చూడు "ఊర పండగ ఊరంతా పండగ" పాటను రచించి గానం చేసిన కర్క రమేష్, సహ గాయకులు మహేందర్, సింగరాయి పల్లి సాయిలు, చిట్టి బాబు, కోరస్ గణేష్, గోపాల్, సంగీతం మాడబోయి ఆంజనేయులు అందించారు. ఈ పాటకు సర్వ సమాజ్ కమిటీ ఇందూరు సహకారం అందించారు. ఈ పాటను శనివారం సిర్ణపల్లి గడిలో సర్వసమాజ్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి బంటు రాజేశ్వర్, ఊర పండగ కన్వీనర్ రామ్మూర్తి గంగాధర్, కో- కన్వీనర్ ఆదే ప్రవీణ్, కోశాధికారి పట్వారి కిషన్, నాయకులు నరాల రత్నాకర్, బాలకిషన్, స్వామి యాదవ్, లక్ష్మీనారాయణ, కళాకారులు ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యెండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ఆనాడు సిర్ణపల్లి సంస్థానాధిషురాలు శీలం జానకీ బాయి ప్రజలను ప్లేగు వ్యాధి, గత్తర నుంచి కాపాడేందుకు ప్రజల సహకారంతో పండగను నిర్వహించడం జరిగిందని, ఊర పండగ చరిత్రను అందరికీ అర్థమయ్యే రీతిలో పాటను రచించి పాడిన రమేష్ కు సర్వ సమాజ్, నిజామాబాద్ ప్రజల పక్షాన అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. పండగ విశిష్టతను అమ్మవార్ల ప్రాముఖ్యతను తెలుపుతూ ఈ పాటను రక్తి కట్టించడం జరిగిందన్నారు. ఈ పాటను ప్రతి ఒక్కరూ విని ఊర పండుగ విశిష్టతను తెలుసుకోవాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆనాడు పాటలు పాడి మెప్పించి, ఈరోజు ఇందూరు ప్రాముఖ్యతను నలుగు దిశల ప్రసరించేలా పాటలు పాడడం సంతోషకరమన్నారు. భవిష్యత్తులో మరెన్నో పాటలు పాడాలని ఆకాంక్షించారు. ప్రధాన కార్యదర్శి బంటు రాజేశ్వర్, ఊర పండగ కన్వీనర్ రామ్మూర్తి గంగాధర్, కో. కన్వీనర్ అదే ప్రవీణ్ మాట్లాడుతూ.. ఇందూరు ఊర పండగ పాటను చక్కగా పాడి, ప్రజలందరికీ పండగ గొప్ప తనాన్ని తెలిసేలా చూపిస్తూ అమ్మవార్లను కొలుస్తూ పాట రాయడం బాగుందని అన్నారు. ఈ పాటతో ఇందూరు ఊర పండగ వైభవం మరింత పెరిగేలా ఈ పాట చేసిందన్నారు. అతి తక్కువ సమయంలో ఈ పాటను రచించి సర్వ సమాజ్ తరుపున పాటను ఆవిష్కరించి, ప్రజలందరికీ బోనాల పండగ ప్రాముఖ్యతను తెలిపిన రమేష్ ను ప్రత్యేకంగా మనం అందించారు. పాట రచయిత, గాయకుడు కర్క రమేష్ మాట్లాడుతూ.. ఊర పండగ అనగానే ముందుగా గుర్తొచ్చేది బోనాలని, లష్కర్ బోనాల తర్వాత నిజామాబాద్ ఊర పండగకు అంతటి ప్రాచుర్యం ఉంటుందని అన్నారు. ఇప్పటివరకు చాలా పాటలు రాశానని, ఊర పండుగ సందర్భంగా నిజామాబాద్ ఊర పండగ పాటను రాయాలని నిర్ణయం తీసుకున్నప్పుడు మొదట సర్వ సమాజ్ బంటు రాజేశ్వర్, రామ్మూర్తి గంగాధర్, ఆదే ప్రవీణ్ లను సంప్రదించగా అందరినీ ఒప్పించి పాటను రాసే అవకాశాన్ని కల్పించాలన్నారు. ఈ పాటను రాసి పాడడం అమ్మవార్ల దీవెనతోనే జరిగిందన్నారు. ఊర పండగ విశిష్టతను శివసత్తులు, పోతరాజులు, డప్పు వాయిద్యాలు, బోనాలు, సిర్నపల్లి గడి, తొట్లేలా తయారీని అందరికీ అర్థమయ్యే రీతిలో రచించడం జరిగిందని అన్నారు. ఈ పాటను ప్రతి ఒక్కరు ఆదరించి అక్కున చేర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్వ సమాజ్ సభ్యులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలికి ఆర్థిక సాయం చేసిన అంకిరెడ్డి కృష్ణారెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

మండల కేంద్రంలోని మూడో వార్డులో నివాసం ఉంటున్న వృద్ధురాలు చాంద్ బేగం కొన్ని రోజులుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంది ఈ విషయం అనుచరుల ద్వారా తెలుసుకున్న జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి శనివారం ఆమె ఇంటికి వెళ్లి చాంద్ బేగం ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమెకు బియ్యం, నిత్యవసర సరుకులతో పాటు ఆర్థిక సాయం చేసి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా అంకిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ... చాంద్ బేగం ఎన్నో ఏళ్లుగా ఒంటరిగా ఉంటుందని ఆరోగ్య పరిస్థితి బాగోలేక ఇంట్లోనే ఉంటుందని దానిని దృష్టిలో పెట్టుకొని నేడు ఆమెను పరామర్శించి నిత్యవసర సరుకులతో పాటు వైద్య ఖర్చులకోసం ఆర్థిక సాయం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దారం గోవిందరెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కేశబోయిన నరసింహారావు, మండల సీనియర్ నాయకులు తుమ్మలపల్లి సురేష్, నన్నక సంపత్, చలపతిరావు, అన్వర్, బడుగు శంకర్, బుంగ శ్రీను, సిహెచ్ రాములు, ఎండి పటేల్, ఆర్ వెంకటేశ్వర్లు, చిన్నబ్బాయి, మహేష్, మెకానిక్ చారి, వేముల కోటి, కే శంకర్, భోగి సైదయ్య, బడుగు చిన్న ఎల్లయ్య, నాగయ్య, బడుగు గణేష్, కుక్కముడి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా విజ్ఞాన్ పాఠశాల



టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బ్రెయిన్ డెడ్ కావడంతో అవయవ దానం చేసి మృతి చెందిన పెద్దమల్లారెడ్డి వాసి మెట్టు ప్రవీణ్ కుటుంబానికి భిక్కనూరులోని విజ్ఞాన్ పాఠశాల యాజమాన్యం అండగా నిలిచింది. ప్రవీణ్ కుమార్తె ఉద్విత కి విజ్ఞాన్ పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఉచితంగా విద్యను అందించనున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు. శనివారం ఉద్వితకు విజ్ఞాన్ పాఠశాలలో ఉచితంగా అడ్మిషన్ ఇవ్వడంతో పాటు పాఠ్యపుస్తకాలు అందించారు. విద్యకు సంబంధించిన పూర్తి బాధ్యత తామే చూసుకుంటామని ఆయన ప్రవీణ్ కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. తన కుమార్తెకు ఉచితంగా పదవ తరగతి వరకు విద్యను అందించడానికి ముందుకు వచ్చిన పాఠశాల యాజమాన్యానికి, ఇందుకు సహకరించిన సిద్ధరామేశ్వర ట్రస్టు సభ్యులకు ప్రవీణ్ భార్య రేఖ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మెజీషియన్ సంతోష్, సురేష్ రెడ్డి, రవి, నరేష్, రాజేందర్ పాల్గొన్నారు

## సీ.పీ.ఆర్ నిర్వహణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



**జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన వారిని ప్రాణాపాయం బారి నుంచి కాపాడేందుకు ఎంతగానో ఉపకరించే సీ.పీ.ఆర్ నిర్వహణ విధానంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ సూచించారు. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉద్యోగులతో పాటు వివిధ వర్గాల వారికి సీ.పీ.ఆర్ శిక్షణ ఆవశ్యకతపై శనివారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో 'పునర్జన్మ' పేరుతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆకస్మికంగా గుండెపోటుకు లోనై ప్రాణాపాయ స్థితికి చేరిన వారికి సీ.పీ.ఆర్ ప్రక్రియను ఎలా అందించాలనే దానిపై రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు ప్రయోగాత్మకంగా చేసి చూపిస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ తుకారాం మాట్లాడుతూ సీపీఆర్ అనే చిన్న ప్రక్రియ ద్వారా ఎంతో విలువైన నిండు ప్రాణాలను కాపాడేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన వారిని గమనించిన వెంటనే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా సీపీఆర్ ప్రక్రియను అమలు చేయాలని సూచించారు. ఆహారపు అలవాట్లు, మారిన జీవనశైలి వంటి అనేక కారణాల వల్ల ప్రస్తుతం అనేకమంది ఆకస్మికంగా గుండెపోటుకు గురవుతున్నారని, అత్యవసర చికిత్స అందక మృతి చెందుతున్నారని అన్నారు. ఇలాంటి సందర్భాలలో అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన వారికి సరైన విధానంలో సీపీఆర్ చేస్తే, కనీసం 10 మందిలో ఐదుగురు బ్రతికేందుకు అవకాశం ఉంటుందన్నారు. సీ.పీ.ఆర్ టెక్నిక్స్ తెలుసుకున్న వారు, ఒక్కొక్కరు మరో పది మందికి నేర్పించాలని పిలుపునిచ్చారు. సమాజంలోని ప్రతి ఒక్కరు సీపీఆర్ గురించి అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దీనివల్ల ఆపద సమయంలో తమ కుటుంబ సభ్యులతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడిన వారవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ రసూల్ బీ, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి నాగూరావ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త బాద్ ఆదర్శ పాఠశాలను సందర్శించిన బిజెపి నాయకులు..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ గ్రామీణ మండలం కోతాబాద్ మడల్ స్కూల్ ను బిజెపి నాయకులు సందర్శించి మధ్యనబోజనం పర్శిలించడం జరిగింది. మెనూ ప్రకారం భోజనం పెట్టడము లేదని స్కూల్ ప్రధానోపాధ్యాయులు పాకిరయ్య ను నిలదియగా, పొంతన లేని సమాధానాలు చెప్పగా, బా జ పా నాయకులు అగ్రహించగా, మీరు ఏం ఈ ఓ కు కూడా తెలుసు అని చెప్పారు .తక్షణమే వారికి కాల్ చేసి వివరాలు అడగగా వారిరువురూ ఫోన్ లోనే వదించుకున్నారు.విద్యార్థులకు విచారించగా వారు ఏం చెప్పారంటే మాకు మెనూ ప్రకారం భోజనం పెటడంలేదని సమాధానం ఇచ్చారు. . ప్రధానోపాధ్యయున్ని సంప్రదించి ఇకముందు యిలాంటి సమస్యలు పునరవతం కాకూడదని హెచ్చరించగా వారు సాధ్యమైనంత త్వరగా సమస్య పరిష్కరిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమం లో అసెంబ్లికన్వినార్ గూడుగుట్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, అర్బన్ మండల ప్రధాన కార్యదర్శి పాశం భాస్కర్ రెడ్డి ,కోణాల గంగారెడ్డి, ఏద్భల్లె సాయికిరణ్, అంజన్న, తదితరులు, పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
28-07-2024


# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో కార్మికులను విస్మరించటం సరైనది కాదు

**సిపిఎం, సిఐటియు జిల్లా కార్యదర్శులు రమేష్ బాబు, నూర్జహాన్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




బడ్జెట్ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను విశ్వసించడం సరైన కాదని సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. రమేష్ బాబు అన్నారు. సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆశా వర్కర్ల విస్తృత సమావేశం సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగినన్ని నిధులను కేటాయించకపోవడంతో పాటు, కార్మిక సమస్యల పట్ల వారి వైఖరిని తెలియజేస్తుందని, పెట్టుబడిదారులకు కేంద్రం బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం 10 లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని రాయితీల రూపంలో చెల్లించి కార్మిక వర్గానికి మాత్రం కనీస వేతనాలను అమలు జరపకుండా సౌకర్యాలను పెంచకుండా పోరాడి సాధించుకున్న చట్టాలను మార్చి నాలుగు కోట్లుగా చేసి కార్మికుల హక్కులను కాలరాసారని విమర్శించారు. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలలో పనిచేసే ఆశ వర్కర్లకు అంగన్వాడీలకు మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాలను అమలు జరపటంలో కార్మిక చట్టాలను సౌకర్యాలను పెంచడంలో వివక్షతను పాటించి దేశంలో కార్మికుల పట్ల వివక్షతను పాటిస్తుందని, హక్కుల కోసం పోరాటమే ఏకైక మార్గమని పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆమె అన్నారు. అనంతరం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు రామ్మోహన్ రావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వలన అన్ని వర్గాల ప్రజల కార్మిక సమస్యలు పెరిగిపోతున్నాయని పోరాడి సాధించుకున్న చట్టాలను అమలు జరపటంలో కానీ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలను సవరించటంలో కానీ వివక్షతను పాటిస్తున్నారని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు సుకన్య, రేణుక, స్వప్న, రమా, సబిత, ఆసియా, పద్మ, రేణుక, సుజాత, దివ్య, శోభ, ఇంద్ర, సిహెచ్ నర్స, సాహిర, సలీమా, రాణి తదితరులు పాల్గొన్నారు.

## కరాటే లో గోల్డ్ మెడల్ సాధించిన శ్రీనిజ..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ డివిజన్ పరిధి జుక్కల్ మండలంలోని పెద్ద ఏడికి గ్రామానికి చెందిన సుంకరి శ్రీనిజ హైదరాబాదులో విజయభాస్కర్ రెడ్డి క్రీడా ప్రాంగణంలో కిక్ బాక్సింగ్, కుంఫు కరాటే ,పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన శ్రీనిజ రెండు గోల్డ్ మెడల్స్ సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనిజకు వ్యవహరించిన సల్వాజీ నరసింహ కు, శ్రీనిజకు, పలువురు అభినందనలు తెలిపారు.

## అంధకారంలో రైకూరు గ్రామం..

**బస్టాండ్ నుండి హనుమాన్ మందిర్ వరకు కరువైన వీధి దీపాలు....**



టైమ్స్ ఆఫ్ వార్తు-బాన్సువాడ

మండల కేంద్రంలోని రైకూరు గ్రామంలో గత మూడు నెలలుగా వీధి దీపాలు లేవని చీకటిలోనే గ్రామస్తులు నడుస్తున్నారని వాహనాల వలన కాలినడకన వెళ్లే వారికిప్రమాదాలుజరుగుతున్నాయనిగ్రామస్తులుతెలుపుతున్నారు.చంద్రునిపై వెళ్తున్న ఘనత మనకు దక్కిన గ్రామాల్లో మాత్రం చీకటిగా ఉండడం ఈ సంబంధిత నాయకులకు మరి అధికారులకు అలుసుగా అయిపోయింది. అయ్యా మీరేమో ఇన్వర్టర్లు పెట్టుకుని ప్రశాంత జీవితం గడుపుతున్నారు ఓట్లు వేసే ఓటర్లకు ఈ విధమైన నరకాలు చూపెట్టడం మీకు న్యాయమా అని రైకూరు గ్రామస్తులు సంబంధిత నాయకులు ప్రశ్నిస్తున్నారు? ఈనాటి కాలంలో పేద ప్రజలను చూసే నాయకులు , అధికారులు కరువయ్యారని రైకురు గ్రామస్తులు మండిపడుతున్నారు. రానున్న రోజుల్లో స్థానిక ఎన్నికలు ఉన్నాయి మా బాధలను ఓటు పరంగా ఓటు వినియోగించుకొని చూపెడతామని గ్రామస్తులు ఆగ్రహంవ్యక్తంచేస్తున్నారు.ఇప్పటికైనా రైకూరు గ్రామపంచాయతీ అధికారులు , సంబంధిత నాయకులు బస్టాండ్ ప్రాంగణం నుండి హనుమాన్ మందిరం వరకు వీధి దీపాలు పెట్టాలని తమ సమస్యకు పరిష్కారం చేయాలని రైకూరు గ్రామస్తులు కోరుతున్నారు.

## ఫిట్స్ రావడంతో వ్యక్తి మృతి కేసు నమోదు



టైమ్స్ ఆఫ్ వార్త- బిచ్కుంద

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని శాంతాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ ఆజామ్( 45 )సంవత్సరాలు, అదే గ్రామానికి చెందిన హనుమాన్లు పొలం వద్దకు కరెంటు పని నిమిత్తం వెళ్లి పని ముగించుకున్న తరువాత ,మధ్యలోనే అతనికి ఫిట్స్ రావడంతో స్పృహ తప్పి పడిపోయినాడు . వెంటనే లైన్ మాన్ మహేష్ తన అన్న షరీఫ్ కి సమాచారం ఇచ్చి నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, చికిత్స చేపించడం జరిగింది. చికిత్స పొందుతూ ఈరోజు చనిపోయినందున మృతుని అన్న షరీఫ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని బిచ్కుంద ఎస్సై మోహన్ రెడ్డి తెలిపారు .మృతునికి భార్య ,ఒక కుమారుడు కలడనితెలిపారు.

# బహుజన రాజ్యాధికారమే బహుజన ప్రజల సర్వ సమస్యలకు పరిష్కారం



**హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ అగ్రకుల పేదలైన బహుజన ప్రజల సకల సమస్యలకు బహుజన రాజ్యాధికారం ద్వారా మాత్రమే పరిష్కారమవుతాయని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి భూ సదస్సు జిల్లా కేంద్రంలోని న్యూ అంబేడ్కర్ భవన్ లో బిఎల్ఎఫ్ జిల్లా కన్వీనర్ లు సబ్బని లత, కె. శ్రీవాస్ ల అధ్యక్షతన జరిగిన భూ సదస్సుకు జస్టిస్ చంద్రకుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో బహుజన కులాల ప్రజలు 93% ఉన్నారని వెల్లడించారు. 93% ఉన్న బహుజన శ్రామిక ప్రజల రాజకీయ నాయకత్వంలో ఏర్పడే బహుజన రాజ్యాధికారంలో మాత్రమే బహుజన శ్రామిక ప్రజల సకల సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలవుతున్న బహుజన శ్రామిక ప్రజలు ఇంకా స్వంత ఇల్లు కోసం, రేషన్ కార్డు కోసం ఉచతి బియ్యం కోసం పోరాటాలు చేసే దౌర్భాగ్య పరిస్థితికి కారణం కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలే కారణమని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా భూ సదస్సుల ద్వారా బహుజన శ్రామిక ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు ఇండ్ల పట్టాలు ధరణి ఇతర భూ సమస్యలనపై పోరాడుతున్న బిఎల్ఎఫ్ రాష్ట్ర కమిటిని ఆయన అభినందిస్తూ బిఎల్ఎఫ్ జరిపే పోరాటాలకు తన సంపూర్ణ మద్దతు తెలిపారు.

## త్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఘనంగా ఆషాడ బోనాల సంబరాలు



టైమ్స్ ఆఫ్ వార్త - చౌటుప్పల్

ప్రకృతి సమతుల్యతకు ప్రతీక అయిన ఆషాడ బోనాలను పురస్కరించుకొని త్రినిటీ విద్యాసంస్థలు చౌటుప్పల్ మండల కేంద్రంలో ఘనంగా బోనాల పండుగసంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యాసంస్థల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ విద్యాసంస్థ ఇలాంటి తెలంగాణ సాంప్రదాయ పండుగలను నిర్వహించడం వలన విద్యార్థులకు ఆషాడ మాసంలో వచ్చే సూక్ష్మజీవుల వలన కలుగు ఇబ్బందులను నివారించడానికి పసుపు యాంటీబయోటిక్ గా వాడుతారని అది శరీరానికి రాసుకోవడం వలన సూక్ష్మజీవుల నిర్మూలన కలుగుతుందని, వేపాకు వాడడం వలన క్రిమి కీటకాలు నశిస్తాయని,ఊరి బయట ఉండే దేవత మూర్తులకు బోనం( అనగా పసుపు కలిపిన అన్నం) సమర్పించడం వలన ఆ అన్నాన్ని క్రిమి కీటకాలు ఆకర్షించి ఊరి బయటకు వెళ్తాయని నమ్మకంతో జరిగే పండుగలని సవివరంగా వివరించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రథమ పౌరురాలు,గాంధీ గ్లోబల్ మండల ప్రెసిడెంట్ వెన్ రెడ్డి సంధ్య,కార్పొరేటర్లు కాసర్ల మంజుల, అరుణ బాలకృష్ణ, విజయలక్ష్మి బాలరాజు,శ్రీధర్ బాబు, రామలయ అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి పాల్గొని విద్యార్థినీ విద్యార్థులతో డీజే బోనాల పాటలకు అనుగుణంగా ఆడారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో బోనాలు ఎత్తుకొని అతి ఉత్సాహంగా 3000 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కే వి బి కృష్ణారావు ప్రారంభించి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ఎంపీ, ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతి

**చౌటుప్పల్ మండల కేంద్రంలో సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలి**

**బార్ అసోసియేషన్ సభ్యులు**

టైమ్స్ ఆఫ్ వార్త - చౌటుప్పల్



చౌటుప్పల్ డివిజన్ కేంద్రంలో సీనియర్ సివిల్ జడ్జి మంజూరు కోసం జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరియు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి లతో కలిసి ముఖ్యమంత్రికి చౌటుప్పల్ బార్ అసోసియేషన్ సభ్యులు రిప్రజెంటేషన్ ఇచ్చారు.ఈ సందర్భంగా చౌటుప్పల్ డివిజన్ కేంద్రంలో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు కావడానికి ప్రభుత్వ నియమాలు, మార్గదర్శకాలు అనుకూలంగా ఉన్నాయని,అన్ని శాఖల డివిజన్ కార్యాలయాలతో పాటు,రెవిన్యూ డివిజన్,మున్సిపాలిటీగా ఉన్న చౌటుప్పల్‌లో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేస్తే ప్రజలకు ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో జిల్లా కేంద్రాన్ని మినహాయిస్తే ఏకైక రెవిన్యూ డివిజన్ గా చౌటుప్పల్ ప్రాంతం ఉన్నదని,అన్ని కోర్టులు ఏర్పాటు చేసుకునే విధంగా ఇప్పటికే ప్రభుత్వం 5 ఎకరాల స్థలాన్ని మంజూరు చేసి జ్యుడీషరీ పొజిషన్లో ఉన్నదని,ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే గుర్తుచేశారు. వీటితోపాటు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటుకి కావలసిన పెండింగ్ కేసులకు సంబంధించి చౌటుప్పల్ ప్రాంతంలోని ఎక్కువగా ఉన్నాయని తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే లా సెక్రెటరీకి ఫోన్ చేసి చౌటుప్పల్ సబ్ కోర్టు గురించి పరిశీలించమని ఆదేశించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడు తాడూరు పరమేష్,జనరల్ సెక్రెటరీ రాపోలు శ్రీను,కోశాధికారి పడమటి జైపాల్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,మాజీ ఎంపీపీ తాడూరు వెంకటరెడ్డి,మాజీ జెడ్పీటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పబ్బు రాజులతో పాటు చౌటుప్పల్ బార్ అసోసియేషన్ చెందిన 40 మంది అడ్వకేట్లు పాల్గొన్నారు.

## ఐఫోన్ల రేట్లు తగ్గించిన యాపిల్ సంస్థ


న్యూఢిల్లీ : మొబైల్ ఫోన్లు, మొబైల్ పరికరాలు, మొబైల్ చార్జర్లపై బేసిక్ కస్టమ్స్ సుంకాన్ని 20 శాతం నుంచి 15 శాతానికి తగ్గిస్తూ ఇటీవల కేంద్ర బడ్జెట్ 2024-25లో ప్రకటన వెలువడిన నేపథ్యంలో భారత్‌లో ఐఫోన్ల ధరలు తగ్గాయి. భారత్‌లో పలు మోడళ్ల ఐఫోన్ల రేట్లను తగ్గిస్తున్నట్లు యాపిల్ సంస్థ ప్రకటించింది. ఐఫోన్ 15, ఐఫోన్ 14తో పాటు పలు పాప్యులర్ మోడల్ ఫోన్ ధరలను రూ. 300 నుంచి రూ. 6000 వరకు తగ్గిస్తున్నట్లు సంస్థ వెల్లడించింది.

### తగ్గింపు ధరలు ఇవే

ఐఫోన్ 15, ఐఫోన్ 15 ప్లస్ రెండు మోడల్ ఫోన్ల ధర రూ. 300 మేర తగ్గింది. 120జిబి స్టోరేజి వేరియంట్లు అయిన ఐఫోన్ ప్రస్తుత ధర రూ. 79600, ఐఫోన్ 15 ప్లస్ ధర రూ. 89600గా ఉన్నాయి. ఐఫోన్ 14 మోడల్‌పై కూడా రూ. 300 తగ్గిందని, ఈ స్టాండర్డ్ మోడల్ ధర ప్రస్తుతం రూ. 69 వేలుగా ఉందని యాపిల్ వెల్లడించింది.

## పలు సమస్యలపై అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అదేవిధంగా మంగల్ పహాడ్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా వర్షపు నీరు నిల్వ కావడంతో పాఠశాలకు వచ్చే విద్యార్థులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొం టున్నారని ఈ సమస్యలపై పరిష్కారం చూపాలని కోరుతూ సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎస్ కిరణ్ కుమార్ ని కలిసి వినతిపత్రం అందజేశారు.ఎస్ జెడబ్ల్యూ హెచ్ ఆర్సి చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల మేరకు సౌత్ ఇండియా చైర్మన్ డాక్టర్ గంప హనుమా గౌడ్ సహకారంతో ఎడపల్లి మండల కేంద్రంలో వర్షపు నీరు నిలువగా చేరీ ఆవరణ అంతా బురదమయం కావడం వల్ల అక్కడకు వచ్చిపోయే నిండు గర్భిణీలు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే ఆ వర్షపు నీటిని మురికి కాలువల ద్వారా బయటకు వెళ్ళేలా చర్యలు తీసుకోవాలని అలాగే మంగల్ పహాడ్ ప్రాథమిక పాఠశాలలో కూడా విద్యార్థులు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారాని పిల్లలను పాఠశాలకు పంపడానికి వారి తల్లిదండ్రులు భయాందోళనకు గురి అవుతున్నారని తక్షణమే వీటిపై చర్యలు తీసుకోవడానికి సంబంధిత అధికారులకు ఆజ్ఞలు జారీ చెయ్యాలని కోరుతూ బోధన్ నియోజకవర్గ చైర్మన్ కర్రోల్ల సాయిలు, సుభాష్, అడిషనల్ కలెక్టర్ మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ స్పందించి సత్వరగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల చైర్మన్ మంగల్పాటి లింగం,గంగాధర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఖిల్లా రాం మందిర్‌లో బిజెపి మండల కార్యవర్గ సమావేశం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖిల్లా రామాలయంలో భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. రవి కిషన్ మున్నూరు కాపు సంఘ బడా రాంమందిర్, గాజులపెట్ లో మండల అధ్యక్షుడు పుట్ట వీరేందర్ అధ్యక్షతన సమావేషం నిర్ణయించడం జిగింది. ఈ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెద్దోల్ల గంగారెడ్డి హాజరయ్యా. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కార్పొరేషన్ ఎన్నికల కోసం కార్యకర్తలు, నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ఉపధ్యక్షుడు నగోల్ల లక్ష్మీ నారాయణ, బీజేపీ అర్బన్ కో కన్వీనర్ రాగి నారాయణ యాదవ్, మండల మోర్చాల నాయకులు, బీజేపీ నాయకులు. కార్పొరేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (28-07-24)M_times of varha main (13-2).qxd 7/28/2024 6:05 AM Page 4





టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
28-07-2024



## ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలి



**మహిళా శిశు దివ్యంగా వయోవృద్ధుల శాఖ యాదాద్రి భువనగిరి**

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం లోని కస్తూరిబా హాస్టల్ను మహిళా శిశు ,దివ్యాంగ,వయోవృద్ధుల సంక్షేమ శాఖ యాదద్రి భువనగిరి వారు సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భేటీ పడావో,బేటి బచావో,ముందుకెళ్తూ చదువుతో పాటు ఆటలలో కూడా ప్రావీణ్యం సాధించాలని చెప్పారు.ఆహ్లాదకరమైన జీవితం ఆరోగ్య కరమైన అలవాట్లతో ఉత్తమంగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యా ర్థులకు ఆట వస్తువులు బహుకరించారు.ఈ కార్యక్రమంలో మహిళ సాధికారిత మిషన్ జిల్లా కోఆర్డినేటర్ హర్ష,సభ్యులు భార్గవి,నికిత,మనిషా,కవిత,ప్రత్యేక అధికారి శివరంజని, పాల్గొన్నారు.

## లిఫ్ట్ ఇరిగేషన్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి




**లేబర్ ఆఫీస్ ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

గుత్ప, అలీ సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ లో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులకు గత ఐదు నెలలుగా వేతనాలు చెల్లించక పోవడంతో కార్మికులు గత 20 రోజులుగా నిరసన వ్యక్తం చేస్తున్నప్పటికీ అధికారులు, కాంట్రాక్టర్ స్పందించకపోవడంతో జిల్లా లేబర్ ఆఫీస్ ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించి తమ సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. అనంతరం లేబర్ ఆఫీసర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు మాట్లాడుతూ కార్మిక సమస్యల పట్ల ఇరిగేషన్ అధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించకుండా కార్మికcల వేతనాలను చెల్లింప చేయటంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శించటాన్ని ఖండించారు. కార్మిక హక్కులను కాపాడాల్సిన అధికారులే నిర్లక్ష్యం చేయటం సమాజ హితానికి సరైనది కాదని ఆయన హెచ్చరించారు. కార్మికుల వేతనాలను అడిగితే కాంట్రాక్టర్ బిల్లులు రాలేదని సాక్ చెబుతున్నారని, బిల్లులకు వేతనాలకు ముడి పెట్టడం ఏరకంగా సరైంది ఆలోచించాలని ఇది పూర్తిగా తప్పించుకోవటానికి ఉపయోగపడే మార్గం అని, అధికారులు ఇదే వైఖరిని ప్రదర్శిస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఇరిగేషన్ అధికారులను కాంట్రాక్టర్ను లేబర్ అధికారులు చర్చలకు పిలిచి సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లిఫ్ట్ ఇరిగేషన్ కార్మికులు గణేష్, మైపాల్, కార్తీక్, బుచ్చన్న, అజయ్, సందీప్, ప్రవీణ్, రవి తదితరులతోపాటు వివిధ పంప్ హౌస్ ల నుంచి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను నిలబెట్టేది బోనాల పండుగ

**సిర్పూర్ జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ**

**సిర్పూర్ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్



తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పి, సంప్రదాయాన్ని నిలబెట్టే పండుగ బోనాలపండుగ అని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల సిర్పూర్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ అన్నారు. శనివారం పాఠశాల ప్రాంగణంలో బోనాల కార్యక్రమం ఘనంగా జరిగింది. విద్యార్థులు తెలంగాణ సంప్రదాయ దుస్తులు ధరించి, పల్లెతనం ఉట్టిపడేలా ముస్తాబై బోనం తలనెత్తుకొని పాఠశాల మైదానమంతా తిరిగి,సరస్వతీమాత దగ్గర బోనముంచి అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. పదవ తరగతి విద్యార్థినులు శ్రీజ,నందిని,రచన, అక్షయ, వరలక్ష్మి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరైన తాజామాజీ సర్పంచు ముత్యం రెడ్డి, గ్రామాభివృద్ధి కమిటి సభ్యులు రాజేందర్,నరేశ్ విద్యార్థులను, వారిని తీర్చిదిద్దిన ఉపాధ్యాయినులు గాయత్రి, వందన, శ్యామల, లలిత ను అభినందించారు. ఈ కార్యక్రమంలో గోర్తి ఈశ్వర ట్రస్టు మెంబరు పాటుకూరి తిరుపతి రెడ్డి, ఉపాధ్యాయులు అక్బర్ బాషా, డాక్టర్ హజారే శ్రీనివాస్, డాక్టర్ కాసర్ల నరేశ్ రావు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆగస్టు 17న యువ కళోత్సవ్ - 2024 జిల్లా స్థాయి సాంస్కృతిక కార్యక్రమం

**తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ చేతుల మీదుగా పోస్టర్ల ఆవిష్కరణ**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

నిజామాబాద్ డిస్ట్రిక్ట్ డాన్స్ అసోసియేషన్,తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఆగస్టు 17న యువ కళోత్సవ్-2024 జిల్లా స్థాయి సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించనున్నాట్లు అసోసియేషన్ అధ్యక్షుడు తెలిపారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ చేతుల మీదుగా హైదరాబాద్లో జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించారు.కళలు,సంస్కృతి సంప్రదాయాలు,దేశ భక్తి నేటి యువతలో పెంపోందించే దిశగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని నిజామాబాద్ డిస్ట్రిక్ట్ డాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాబు అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని సంస్థ సభ్యులంతా వారిని మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించారు.దీనికి మామిడి హరికృష్ణ సానుకులంగా స్పందించి కార్యక్రమాలకి తమ సహకారం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి తోట సతీష్,సలహాదారులు డాక్టర్ మద్దుకూరి సాయిబాబు,ఉపాధ్యక్షుడు తోట ప్రశాంత్,కార్యవర్గ సభ్యులు చందు,సంజీవ్,కార్తిక్ పాల్గొన్నారు.

## పంద్రాగస్టు తర్వాత ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ కంపల్సరీ

**నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగేనవార్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

ఆగష్టు 15 తరువాత ద్విచక్ర వాహనాదారులు హెల్మెట్ తప్పనిసరి ధరించాలని నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ వెల్లడించారు. నిజామాబాద్ పోలీసు కమీషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో ఆగష్టు 15 తరువాత ద్విచక్ర వాహనాదారులు తమ వ్యక్తిగత రక్షణ కోసం తప్పక హెల్మెట్ ధరించాలని, అదేవిధంగా హెల్మేట్ ధరించకుండా వాహనాలు నడిపినా చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని కమిషనర్ కల్మేశ్వర్ స్పష్టం చేశారు.

## ఎర్గట్ల మండల కేంద్రంలో ఇంటింట ఇన్నోవేటర్ ప్రోగ్రాం



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలోని ఎర్గట్ల మండల కేంద్రంలో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇంటింట ఇన్నోవేటర్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీడీవో ఎం.శ్రీనివాసులు మాట్లాడుతూ ఆవిష్కరణలు,ఆలోచనలు ఉన్న ఎవరైనా దరఖాస్తు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అలాగే దీని పై పూర్తి అవగాహన జిల్లా కోఆర్డినేటర్ సందీప్ రాజ్ వివరించారు.ఈ కార్యక్రమంలో డఎల్పిఓ శివ కృష్ణ,ఎంపీ ఓ శివ చరణ్,ఐకేపీ సీసీ లు,ఏఎన్ఎం లు,పంచాయతీ కార్యదర్శులు,ఈజీఎస్ ఎఫ్ఏ పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయంలో అదనపు సెక్షన్ మంజూరుపై ఎంపీ అరవింద్ హర్షం

**కొనసాగుతున్న ఎంపిక ప్రక్రియ**

**ఎంపీ అరవింద్ కు ధన్యవాదములు తెలిపిన వీఎంసీ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రుల**


టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



కేంద్రీయ విద్యాలయ నిజామాబాద్ లో 1వ తరగతిలో అదనపు సెక్షన్ మంజూరు పట్ల నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ హర్షం వ్యక్తం చేశారు. దీని కోసం సహకరించాలని గత రెండు నెలల క్రితం వీఎంసీ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురిని కోరడంతో వెంటనే అదనపు సెక్షన్ మంజూరికై అనుమతులు ఇవ్వాలని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను కోరిన సంగతి తెలిసిందే. ఈ విజ్ఞప్తిపై మంత్రి, కేంద్రీయ విద్యాలయ ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించి 1వ తరగతిలో అదనపు సెక్షన్ మంజూరుకు ఇటీవల అనుమతి ఉత్తర్వులు ఇచ్చారు. దీంతో సంబంధిత విద్యాలయ అధికారులు నోటిఫికేషన్ విడుదల చేసి అడ్మిషన్ల ప్రక్రియను మొదలుపెట్టారు. అడ్మిషన్ల కోసం మొత్తం 132 దరఖాస్తులు స్వీకరించామని, కేంద్రీయ విద్యాలయ నియమ నిబంధనలకు అనుగుణంగా ఈనెల 22వ తేదీన లాటరీ పద్ధతిన అడ్మిషన్ల ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించామన్నారు. ఎంపికైన విద్యార్థుల సర్టిఫికెట్ల పరిశీలన ప్రస్తుతం కొనసాగుతుందని, మరో వారం రోజుల్లో తరగతులు ప్రారంభమవుతాయని విద్యాలయ అధికారులు వెల్లడించారు. ప్రపోసల్స్ పంపడంలో ఆలస్యమైనప్పటికీ అదనపు సెక్షన్ మంజూరుకు సహకరించినందుకు వీఎంసీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఎంపీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## 8వ తరగతి విద్యార్థి అదృశ్యం...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణం ఆచన్ పల్లి లో గల ఇందూర్ మోడల్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి అదృశ్యమైనట్లు పట్టణ సీఐ వీరయ్య తెలిపారు. వివరాల ప్రకారం మోస్రా మండల కేంద్రానికి చెందిన బొంబాయి శేఖర్-విజయలక్ష్మి దంపతుల కుమారుడు సాయిరాం(14) ఇందూర్ మోడల్ పాఠశాలలో 8వ తరగతి విద్యను అభ్యసిస్తున్నాడు.శనివారం విద్యార్థి తల్లిదండ్రులు,ఇందూర్ మోడల్ పాఠశాల ప్రిన్సిపాలతో కలసి కుమారుడు అదృశ్యమయ్యాడని బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. రెండు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపడుతున్నామన్నారు. సీసీ టీవి ఫుటేజిలను పరిశీలించగా సదరు విద్యార్థి శుక్రవారం సాయంత్రం పాఠశాల నుండి బయటకు వెళ్లినట్లు ఉందన్నారు. విద్యార్థి ఆచూకి తెలిసినచో పట్టణ ఠాణాలో సమాచారం అందించాలని ఆయన కోరారు.

## ఈనెల 30న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు జంగం గంగాధర్**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



గ్రాపంచాయతీ కార్మికులతో పాటు సిబ్బందిని రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు జంగం గంగాధర్ ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు.ఎడపల్లి మండలకేంద్రంలో సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో బాగాంగా చలో హైదరాబాద్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, వేతనాల పెంపు, బకాయి వేతనాలను మంజూరు చేయాలని,చేయాలని,గ్రామ పంచాయతి కార్మికులను పర్మినెంట్ చేయాలని,జిల్లాలో సుమారు రెండువేల ఏడు వందల మంది గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్యపనులు చేస్తున్నారని ఆయన అన్నారు.కార్మికులందరికీ ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని ఆయన తెలిపారు.ఈనెల 30న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పారిశుద్ధ కార్మికులతో పాటు జీపీ సిబ్బందిని కోరారు.ఈకార్యక్రమంలో సిఐటి యు జిల్లా ఉపాధ్యక్షులు జంగం గంగాధర్,రాష్ట్ర నాయకురాలు జోగ్గరి పద్మ,గరిగింట్ల శ్రీనివాస్,కుంట సంతోష్, ప్రవీణ్, పారిశుద్ధ్య కార్మికులు,పాల్గొన్నారు.ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా అభివృద్ధికి కృషి చేయాలి.నల్ల సూర్యప్రకాష్ అనంతరం బిఎల్ఎఫ్ చైర్మన్ నల్లా సూర్యప్రకాష్ మాట్లాడుతూ మార్క్సిజం అంబేద్కరిజం సైద్ధాంతిక రాజకీయ ఆలోచన విధానంతో తెలంగాణలో బహుజన రాజ్యాధికారం దీర్ఘకాలిక లక్ష్యంతో ఉద్యమిస్తున్న బిఎల్ఎఫ్ ను గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనంలు దండి వెంకట్,వనం సుధాకర్, నూనె వెంకటస్వామి, రాష్ట్ర నాయకులు ఎస్ సిద్ధిరాములు బిసి సంఘం రాష్ట్ర నాయకులు రమేష్ యావ్,ఉమ్మడి జిల్లా నాయకులు వడ్ల సాయి కృష్ణ,అబ్బగోని అశోక గౌడ్, బి. జగదీష్, కె. మధు, జిజా బాయి, దండు జ్యోతి, గీతాంజలి, గంగాధర్, సాయి కాంబ్లే, జబ్బార్ నాయక్, లింగం మాల పాల్గొన్నారు.

## ఉత్సవాలకు ముస్తాబైన కొత్తచెరువు పెద్దమ్మ గుడి

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపూర్





సంస్థాన్ నారాయణ పురం మండలం కేంద్రంలోని కొత్తచెరువు పెద్దమ్మ గుడి ఉత్సవాలు ఆదివారం ఉదయం ప్రారంభం అవు తున్నాయి.ఈ సందర్భంగా శనివారం పెద్దమ్మ గుడి ఉత్సవాలకు కావలసిన ఏర్పాట్లు రైతులు చేపట్టారు. ఈ ఉత్సవాలలో చుట్టు పక్కల రైతులు దాదాపు 50 మంది హాజరై ఉత్సవాలను ఘనంగా నిర్వ హిస్తామని ఉత్సవాల నిర్వా హకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు ఉప్పల రాజయ్య, బోయిని నరసింహ, ఉప్పల కృష్ణ,బైకని నరేందర్, మందుల ధనయ్య తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని కలిసిన నారాయణపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు

టైమ్స్ అఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నారాయణ పురం మండలంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో నారాయణపురం మండల మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి, ముద్దంగుల నర సింహ్మా, ఎం డి అక్బర్ ఆలీ,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బంధుగుల బాలకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రా రెడ్డి, ఉప్పల రమేష్,చిలువేరు కృష్ణ,అందె నరేష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన నారాయణపురం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అక్బర్ అలీ



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం తెలంగాణ రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ,మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అక్బర్ అలీ మర్యాద పూర్వకం కలిశారు.ఈ సందర్భంగా నారాయణపురం మండలంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు కృష్ణ, ఉప్పల రమేష్,అందె నరేష్ యాదవ్,చిలువేరు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## అమ్రాద్ జడ్పిహెచ్ఎస్‌లో ఘనంగా బోనాల పండుగ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అమ్రాద్ లో బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు రంగులతో అలంకరించిన బోనాలను తయారుచేసి పాఠశాల ప్రాంగణంలో ఉన్న సరస్వతి మాతకు నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్. సురేష్ మాట్లాడుతూ తెలంగాణ పండగ బోనాల పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. అంతేకాకుండా పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు మన సాంస్కృతి సాంప్రదాయాలు తెలపడం వల్ల విద్యార్థుల్లో నైతిక విలువలు పెరుగుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు డ్రాయింగ్ టీచర్ తరల రమేష్, ఉపాధ్యాయులు మమత, జలజ, గంగాధర్, రమేష్, సాయన్న, నీరజ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలూరు, దుద్గాగు గ్రామాలకు బస్సును పునరుద్ధించండి



టైమ్స్ ఆఫ్ వార్త - చేవెళ్ల

చేవెళ్ల మండల పరిధిలోని ఆలూరు, దుద్దాగు గ్రామాలకు బస్సును పునరుద్దించాలని ఆలూరు మాజీ ఎంపీటీసీ యాదమ్మ మెహదీపట్నం డిపో మేనేజర్ ను శనివారం ఆయన కార్యాలయంలో ఆయనకు ఆమె వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ యాదమ్మ మాట్లాడుతూ ఆలూరు, దుద్దాగు గ్రామాలకు నైట్ ఆల్ట్ బస్సు ప్రతిరోజు వచ్చేదని, ఈనెల 18వ తేదీ నుండి రావడం లేదని తెలిపారు. ప్రతిరోజు ఈ రెండు గ్రామాల నుండి విద్యార్థులు గ్రామ ప్రజలు హైదరాబాద్ కు వెళ్తుంటారని పేర్కొన్నారు. బస్సు లేక విద్యార్థులు గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బస్సులు తిరిగి ప్రారంభించాలని ఆమె డిపో మేనేజర్ ను కోరారు. కార్యక్రమంలో మోహన్, శ్రావణ్, భీమయ్య, శ్రీనివాసు ఉన్నారు.

## బర్న్ టు షైన్ 2024 సేవా కార్యక్రమం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ముమ్మారెడ్డి ప్రేమ కుమార్...**

**ఉచితంగా శరీరము కాలిన వారికి ప్లాస్టిక్ సర్జరీ చేయడం దైవ కార్యము లాంటిది : ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శంషాబాద్ లోని ట్రైడెంట్ హాస్పటల్ లో బిఎస్ఏంఎస్ ట్రస్ట్ వారు నిర్వహించిన శరీరం కాలిన వారికి ఉచిత ప్లాస్టిక్ సర్జరీల కార్యక్రమమునకు ఫౌండర్ మండలి నిహారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా కూకట్పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఉచితంగా శరీరము కాలిన వారికి ప్లాస్టిక్ సర్జరీ చేయడం ఒక దైవ కార్యము లాంటిదని,ఈ సంవత్సరం -2024 జులై 27- ఆగష్టు 30 వరకు జరుగు కార్య క్రమమునకు ఆర్థికంగా సహ కరించిన టిసిఎస్ కన్సల్టెన్సీ సర్వీస్ వారికి,సేవ చేస్తున్న డాక్టర్స్ బృందమునకు ఫౌండర్ మండలి నిహారి కి అభినందనలు తెలిపారు.శరీరము కాలి బాధపడుతున్న బాధితులు ఈ అవకాశమును ఉపయోగించుకోవాలని ప్రేమ్‌కుమార్ అన్నారు.ఈ కార్య క్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్,అనిల్ మండలి,పులగం సుబ్బు పాల్గొన్నారు.

# లక్ష లోపు ఉన్నా రుణమాఫీ కాలే..

- అధికారులు తప్పిదానికి రైతు బలి..
- ఖాతా ఒకరిది ఆధార్ కార్డు మరొక్కరిది..
- టెక్నికల్ ప్రాబ్లెమ్ అంటున్న అధికారులు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



లక్షలోపు వ్యవసాయ ఋణం ఉన్నా మొదటి విడతలో రుణ మాఫీ కాకపోవడంతో అధికారులను నిలదీయగా అసలు విషయం బయటపడింది...అధికారులు చేసిన తప్పిదానికి ఒక సామాన్య రైతుకు రుణమాఫీ కాకుండా పోయిందని రైతు ఆవేదన వ్యక్తం చేసిన ఘటన ఎడపల్లి మండలంలో చోటు చేసుకుంది.. వివరాల్లోకి వెళితే ఎడపల్లి మండలం మంగల్ పహాడ్ గ్రామానికి చెందిన మాలపెద్దులు, అతని భార్య మాల గంగామణి,ఇరువురు ఎడపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలోనే కాకుండా ఇతర బ్యాంకులో మూడు ఖాతాలు ఉన్నట్లు మాల పెద్దులు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ఎడపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో తనపేర, తనబార్య పేర గతంలో క్రాప్ లో తీసు కున్నట్లు ఆయన తెలిపారు. తన ఆధార్ కార్డు దరఖాస్తు ఫారంకు జతపరిచి క్రాప్ లోన్ తీసుకున్నట్టు ఆయన తెలిపారు. మొత్తం రెండు బ్యాంకుల్లో కలిపి తాను 98000వేలు మాత్రమే క్రాప్ లో బాకీ ఉన్నట్లు ఆయన వివరించారు. అయితే ఆధార్ కార్డును లక్ష ఈరవై వేలు గట్కచిన్నసాయిలు బాధిత రైతు ఖాతా నుండి తీసుకున్నట్టు చుపియడంతో బాధితుడు అవకాకైయ్యడు.అనే రైతుకు సైతం తన ఆధార్ కార్డును లింక్ చేయడంతో తనకు అందాల్సిన రుణమాఫీ అందకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు.ఈ విషయమై ఎడపల్లి సొసైటీ సెక్రటరీ రాజారాంను వివరణ అడగగా నిజామాబాదు డిసిసిబి బ్యాంక్లో టెక్నికల్ ప్రాబ్లెమ్ వల్ల జరిగిందని ఈవిషయం ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు.ఎడిట్ ఆప్షన్ వచ్చినప్పుడు సమస్య పరిష్కారం అందుతుందని ఆయన తెలిపారు.

## డిజిఎం నాగ ప్రియ ని మర్యాద పూర్వకంగా కలిసిన ఆకుల వీరస్వామి, తెల్ల హరికృష్ణ

**ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా చొరవ చూపాలి...**

**బిసి జర్నలిస్టు ఫోరం, అధ్యక్షులు తెల్ల హరికృష్ణ...**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి డిపార్ట్మెంట్లో కొత్తగా బదిలీ పై వచ్చిన అధికారి డిజిఎం నాగ ప్రియ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి, పూల మొక్కని అందించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం, తెలంగాణ బీసీ వికాస్ సమితి, రాష్ట్ర సలహాదారులు, మాధవరం కాలనీ అధ్యక్షులు ఆకుల వీరస్వామి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, బీసీ సంక్షేమ సంఘం, బిసి జర్నలిస్టు ఫోరం, అధ్యక్షులు తెల్ల హరికృష్ణ, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా చొరవ చూపాలని కోరుతూ, నియోజకవర్గంలో పలు సమస్యల గురించి చర్చించడం జరిగింది, వారితోపాటు భాగ్యనగర్ కాలనీ హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి మేనేజర్ ప్రశాంతి కూడా పాల్గొనడం జరిగింది.

## ఘనంగా అబ్దుల్ కలాం వర్ధంతివేడుకలు నివాళులు అర్పించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**పేపర్ బాయ్ నుంచి ప్రెసిడెంట్ వరకు,ఆయన జీవన ప్రస్థానం యువతరానికి స్ఫూర్తిదాయకం.. వెంకటేష్ గౌడ్**




టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

మిస్సైల్ మ్యాన్ గా భారత సాంకేతిక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన అసామాన్య ప్రజ్ఞాశాలి డాక్టర్ ఆవుల్ ఫకీర్ జైనలుబ్దీన్ అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా 124 డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ గుడ్ విల్ హొటల్ చౌరస్తాలో ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.భాగంగా పేదవారికి పండ్లు పంచివ్వడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శాస్త్రవేత్తగా,రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని సేవలు అందించిన డాక్టర్ అబ్దుల్ కలాం జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం అన్నారు.రామేశ్వరం నుంచి రాష్ట్రపతి భవన్ వరకు.పేపర్ బాయ్ నుంచి ప్రెసిడెంట్ వరకు సాగిన ఆయన జీవన ప్రస్థానం యువతరానికి స్ఫూర్తిదాయకం అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ .భాస్కర్, షౌకత్ అలీ మున్నా, సయ్యద్, జి.రవి,జగదీష్, పోశెట్టిగౌడ్, నాగేషగౌడ్, రాజుగౌడ్, మహేష్, నజీర్,జనార్దన్,ఖలీమ్,అర్జున్,సలీమ్ పాల్గొన్నారు...

## ఎస్సీ కార్పొరేషన్ అధికారి శిరీష భర్త క్రీస్తుశేషులుకు ఘన నివాళ్ళు

**మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్**



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట పట్టణంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ లో ఎస్సీ కార్పొరేషన్ అధికారి పిండిగా శిరీష, భర్త కీర్తిశేషులు పిండిగ శ్రీధర్, గారి వార్షికోత్సవ సందర్భంగా చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించిన సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పెరుమాళ్ళ అన్నపూర్ణ, శ్రీనివాస్,ఈ కార్యక్రమంలో మున్సిపల్ వాటర్ సెక్షన్ ఏఈ వరుణ్,పీపుల్స్ సొసైటీ ఉపాధ్యక్షులు అనుములపూరి జానకిరాములు, మాల మహానాడు ప్రధాన కార్యదర్శి కట్ల మురళి, విలేకరి టేకుల సుధాకర్, శ్రేయోభిలాషు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లను బైక్ నడిపించేందుకు ప్రోత్సహించవద్దు

**ప్రిన్సిపల్, హెడ్మాస్టర్ లతో ట్రాఫిక్ ఏసిపి సమావేశం**

**పేరెంట్స్ మీటింగ్ నిర్వహించి తెలియజేయాలని సూచన**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

కాలేజీ, స్కూళ్లలో చదువుతున్న మైనర్ విద్యార్థులను వాహనం నడిపించేందుకు ప్రోత్సహించవద్దని నిజామాబాద్ ట్రాఫిక్ ఏసిపి టి. నారాయణ సూచించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో వివిధ కళాశాలలకు సంబంధించిన ప్రిన్సిపల్స్, స్కూలుకు సంబంధించిన హెడ్మాస్టర్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో ఆయన మాట్లాడుతూ మైనర్ పిల్లలు ఎవరైనా బైక్ నడుపుతూ వచ్చే వాళ్లను రానివ్వ వద్దని, వారిని స్కూల్స్ వద్ద దింపడానికి, తీసుకువెళ్లడానికి మైనర్ డ్రైవింగ్ చేసుకుంటూ వస్తే స్కూల్ ఆవరణలోనికి అనుమతించవద్దని సూచించారు. అలాగే కాలేజ్ స్టూడెంట్స్ మైనర్ డ్రైవింగ్ చేస్తూ కాలేజీకి వస్తే రానీయకూడదని, పేరెంట్స్ మీటింగ్ కండక్ట్ చేసినప్పుడు స్పష్టంగా పిల్లల తల్లిదండ్రులకు చెప్పాలని సూచించారు. అందరూ విధిగా బైక్ నడిపే వారు హెల్మెట్, కారు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. అదేవిధంగా మొబైల్ ఫోన్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయవద్దని ఆంక్షలు విధించారు. ట్రాఫిక్ ఏ.సి.పి టి. నారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ట్రాఫిక్ సి.ఐ వి. వెంకటనారాయణ, బోధన్ ట్రాఫిక్ సి.ఐ చందర్ రాథోడ్, ఎస్సై రహమతుల్లా, ఆర్.ఎస్.ఐ సుమన్, చంద్రశేఖర్ నిర్వహించారు.

## గొల్ల కురుమలను విస్మరించిన కాంగ్రెస్

**కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉన్న గొర్రెల పంపిణీ హామీని నెరవేర్చాలి**

**జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా



గొల్ల కురుమల సంక్షేమానికి బడ్జెట్లో నిధులు కేటాయించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం గొర్రెల పెంపకం దారులకు గొల్ల కురుమలకు మొండి చేయి చూపుతుందని గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం (జిఎంపిఎస్) సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య ప్రభుత్వాన్ని విమర్శించారు.నిన్న అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క గారు ప్రవేశపెట్టిన 2,91,191 కోట్ల బడ్జెట్లో గొల్ల కురుమలకు గొర్రెల పెంపకం దారులకు నయాపైస నిధులు కేటాయించలేదు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో గొల్ల కురుమలకు రెండో విడత గొర్రెల పంపిణీ పూర్తి చేస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. ఆరు నెలలు పూర్తయినప్పటికీ గొర్రెల పంపిణీ ప్రారంభించలేదు. బడ్జెట్లో నిధులు కేటాయించి ప్రారంభిస్తారని ఆశతో ఎదురుచూస్తున్న గొల్ల కురుమలకు కాంగ్రెస్ పార్టీ మొండి చేయి చూపింది. యాదవ కార్పొరేషన్ కు 50 కోట్లు కేటాయించినట్లు చూపుతున్నప్పటికీ ఈ నిధులు ఎలా ఖర్చు చేస్తారనే వివరణ లేదు. ప్రస్తుతం పశుసంవర్ధక శాఖకు (పశుపోషణ, మత్స్యశాఖకు కలిపి) 1,980 కోట్లు కేటాయించినట్లు చూపెట్టారు. ఈ డబ్బులు ఆ శాఖల ఉద్యోగులు మరియు సిబ్బంది వేతనాలకే పోతాయి. మిగిలిన వాటిలో వెటర్నరీ యూనివర్సిటీకి, శాఖలోని సాధారణ నిర్వహణ ఖర్చులకు, పశువుల మందుల కొనుగోలుకు కూడా ఈ నిధులు సరిపోయే పరిస్థితి లేదు. కొత్త పశువుల దావఖానాల నిర్మాణానికి నిధులు కేటాయించలేదు. ఇక పశువులను ఏ విధంగా సంరక్షిస్తారో చెప్పాలి. ఇప్పటికైనా ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులకు సవరణలు చేసి గొల్ల కురుమల సంక్షేమానికి పశుసంవర్ధక శాఖకు సరిపడా నిధులు కేటాయించాలి. గొర్రెల పంపిణీ పథకానికి కావలసిన నిధులు ఇచ్చి ఎప్పటినుండి ప్రారంభిస్తారో ఈ సమావేశాల్లోనే స్పష్టతనివ్వాలి. లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా గొల్ల కురుమలందరినీ సమీకరించి ఆందోళన చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## సెంట్రల్ గాజాలోని స్కూల్‌పై ఇజ్రాయెల్ దాడులు.. 30 మంది మృతి

శనివారం గాజా మరో మారు ఇజ్రాయెల్ దాడులతో వణికింది. శనివారం ఇజ్రాయెల్ సేనలు సెంట్రల్ గాజాలోని డియిర్ అల్ బలాహ్‌లోని ఓ స్కూల్‌పై జరిపిన దాడిలో కనీసం 30 మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. ఈ విషయాన్ని పాలస్తీనియా ఆరోగ్య శాఖ అధికారులు నిర్థారించారు. అయితే తాము అక్కడి హమాస్ కమాండో సెంటర్‌పైనే దాడి జరిపినట్లు ఇజ్రాయెల్ సేనలు తెలిపారు. సెంట్రల్ గాజాలోని ఖాదిజా స్కూల్ కాంపౌండ్‌లో మిలిటెంట్ల స్థావరం ఉందని సమాచారం రాగానే దీనిని లక్షంగా ఎంచుకుని దాడికి దిగినట్లు ఇజ్రాయెల్ తెలిపింది. అక్కడ హమాస్ కమాండ్ సెంటర్ ఉంది. పైగా కంట్రోల్ సెంటర్‌ను కూడా నిర్వహిస్తున్నారని, దీనిని తాము ఉపేక్షించితే తమకు నష్టం వాటిల్లుతుందనే ఈ దాడికి దిగినట్లు అధికారిక ప్రతినిధి ఒక్కరు తెలిపారు. అయితే గాజా ఆరోగ్య మంత్రిత్వశాఖ వెలువరించిన ప్రకటనలో ఇజ్రాయెల్ సేనలు జనసమ్మర్థపు ప్రాంతంలోని స్కూల్‌పైనే దాడికి దిగాయని, ఈ క్రమంలో 30 మంది చనిపోగా వందకు పైగా గాయపడ్డారని తెలిపారు. నిర్వాసితులు ఎక్కువగా ఇక్కడ ఉంటున్నారు, భీకర దాడులతో పలువురు దిక్కులేని స్థితికి చేరారని వివరించారు. కాగా ఇప్పుడు ఈ ప్రాంతంలోని అల్ అఖ్సా హాస్పిటల్ వద్ద అంబులెన్స్‌లు సైరన్లు, బాధితుల అరుపులు కేకలు , బంధువుల ఆర్తనాదాలతో పరిస్థితి దారుణంగా మారింది.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
28-07-2024
6

# ఐక్య ఉద్యమాలతోనే బిసి హక్కుల సాధన

**చట్టసభల్లో వాటా కోసం దేశ వ్యాప్త ఉద్యమం**

**ఆల్ ఇండియా ఒబిసి**

**జాక్ చైర్మన్ సాయిని నరేందర్**

**జాతీయ బి.సి చైతన్య సమితి అధ్యక్షుడు రమణ**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



తరతరాలుగా ఉత్పత్తి, శ్రమ చేస్తూ ప్రతి పనిలో బి.సి లు కీలకపాత్ర పోషిస్తున్నప్పటికి అభివృద్ధిలో మాత్రం ఆమడ దూరంలో ఉన్నారని దేశాన్ని ఏలుతున్న పాలకులు బి.సి లను పనివాళ్ళుగా, ఓట్లు వేసే యంత్రాలుగా మాత్రమే చూస్తున్నారని ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, జాతీయ బి.సి చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రమణ అన్నారు. శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అమరావతిలో జరిగిన జాతీయ బి.సి చైతన్య సమితి రాష్ట్ర స్థాయి సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. గత 75 ఏండ్లుగా దేశాన్ని పాలిస్తున్న బ్రాహ్మణీయ ఆధిపత్య పాలక పార్టీలు ఎన్నికల ముందు ఒక మాట ఎన్నికల తర్వాత ఒక మాట మాట్లాడుతూ బి.సి లకు తీరని అన్యాయం చేస్తున్నారని వారు విమర్శించారు. తెలంగాణలో సమగ్ర కుల జనగణన చేసి స్థానిక సంస్థల్లో బి.సి లకు 43 శాతం రిజర్వేషన్లు కల్పించి తదితర అభివృద్ధి కోసం ప్రత్యేక అభివృద్ధి చేస్తామని కామారెడ్డి బి.సి. డిక్లరేషన్ లో వాగ్దానం చేసి, మ్యానిఫెస్టోలో పెట్టిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఆ విషయాల ఊసు ఎత్తకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్ళడం చాలా ద్రోహమని వారు అన్నారు. బి.సి ల పునాధితోనే నిర్మితమైన తెలుగుదేశం పార్టీలో నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయిన చంద్రబాబునాయుడు కూడా బి.సి లకు రాజకీయ పదవులు ఇవ్వకపోవడం మోసమని అన్నారు. పాలకుల పోకడను గమనించి బి.సి లు ఐక్య ఉద్యమాలు చేసి వారి హక్కులను సాధించుకోవాలని అన్నారు. దేశంలో వరుసగా మూడవ సారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం బిసి లను హిందువుల పేరున ఓటు బ్యాంకు గా వాడుకుంటున్నదని, ప్రదాని మోడీ బి.సి అయి ఉండి కూడా బి.సి కుల జనగణన చేయడం లేదని, బి.సి ల అభివృద్ధికి బడ్జెట్ లో కేటాయింపులు లేకపోవడం సిగ్గు చేటని వారు అన్నారు. బి.సి ల అభివృద్ధి బ్రాహ్మణీయ ఆధిపత్య పాలనలో జరగదని, బి.సి లు చట్టసభల్లోకి వెళ్ళినప్పుడే బి.సి ల అభివృద్ధి జరుగుతుందని వారు అన్నారు. సకల సామాజిక రంగాల్లో జనాభా దామాషా ప్రకారం వాటా, చట్టసభల్లో బి.సి వాటా కోసం బి.సి లు దేశ వ్యాప్త ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. చట్టసభల్లో బి.సి వాటా కోసం తెలంగాణలో 400 కిలో మీటర్ల పాదయాత్ర చేసిన సాయిని నరేందర్, వెలుగు వనిత, చాపర్తి కుమార్ గాడ్గే లను రమణ తదితరులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఒబిసి జాక్ వైస్ చైర్మన్ వెలుగు వనిత, జాతీయ సభ్యుడు చాపర్తి కుమార్ గౌడ్గే, జాతీయ బి.సి చైతన్య సమితి ప్రధాన కార్యదర్శి కోల ఏడుకొండలు, రాష్ట్ర యువజన అధ్యక్షులు దుప్పుల శివాజీ, తేనె నాగేశ్వర్ రావు, గొడుగు శంకర్, వెంకటయ్య, మోక రవి, సహజీవన్, రాజ్ కమల్, సందే మాధవరావు, నరసింహ రాజు, వెలుగు యామిని తదితరులు పాల్గొనగా కళాకారులు బుల్లెట్ వెంకన్న, చంద్రకళ, నరసింహసామి, తదితరులు పాల్గొన్నారు...

# దివ్యాంగులను కించపరుస్తూ మాట్లాడిన స్మితా సబర్వాల్ పై చర్యలు తీసుకోవాలి

**- ఇంజమూరి రఘునందన్**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

దివ్యాంగులను కించపరుస్తూ మాట్లాడిన ఐఏఎస్ అధికారిణి స్మితాసబర్వాల్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని,బాలల హక్కుల సంక్షేమ సంఘం(బి హెచ్ ఎస్ ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ ప్రభుత్వాన్ని కోరారు.చట్టాలను అమలు చేయాల్సిన ఐఏఎస్ అధికారిణి తాను చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాల్సింది పోయి సమర్థించుకోవడం కోసం పడరాని పాట్లు పడుతున్నారని వారన్నారు.స్మితా సబర్వాల్ వ్యాఖ్యలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నాయని ఆమె వ్యాఖ్యలను బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ ఎస్)తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలి పారు. 2016 లో దివ్యాంగుల చట్టం వారికి అనేక హక్కులను కల్పించిందని,రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం వైకల్యం కలిగిన ప్రతి ఒక్కరికీ అందరితో పాటు సమానంగా ఎదగడానికి,ఆత్మగౌరవంతో జీవించడానికి కావాల్సిన పరిస్థితులను ప్రభుత్వమే కల్పించాలని,వైకల్యం పేరుతో దివ్యాంగుల జీవించే హక్కును ఎవరూ కూడా హరించడానికి వీల్లేదని అన్నారు.చాలామంది వైకల్యం కలిగిన వారు జీవితంలో ఉన్నత స్థాయి నైపుణ్యాలతో రాణిస్తున్నారని, ఉన్నత శిఖరాలకు చేరుకున్న సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. దివ్యాంగులు అంటే డిజేబుల్డ్ కాదని వారు స్పెషల్లీ ఏబుల్డ్ అని వారన్నారు.స్మితా సబర్వాల్ వ్యాఖ్యలను యావత్తు సమాజం ఖండించాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం కోరుతుందని ఇంజమూరి రఘునందన్ అన్నారు...

# బడ్జెట్‌లో చేనేత కార్మికుల సంక్షేమాన్ని మరిచిన రాష్ట్ర ప్రభుత్వం

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 2024-25 వార్షిక బడ్జెట్లో చేనేత రంగాన్ని,చేనేత కార్మికుల ప్రయోజనాలను ఏ మాత్రం పట్టించుకోలేదు అని చేనేత సంఘం జిల్లా నాయకులు బిసి సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం అన్నారు. శనివారం నాడు జరిగిన తిరుమలగిరి మండల చేనేత సంఘం లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ మనిషికి కూడు పెట్టిన రైతన్న తరువాత అదే మనిషికి గుడ్డను అందించి వారి మాన ప్రాణాలను కాపాడి సమాజం లో సగౌరవంగా జీవించి తిరిగేలా చేస్తున్న చేనేత నేతన్నను ఈ రాష్ట్ర ప్రభుత్వం కనీస గుర్తింపు కాదుకదా వారి ఉనికినే ప్రశ్నార్థకం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం ఎంతో బాధాకరం శోచనీయం. ప్రజా ప్రభుత్వంలో చేనేతకు గతం కంటే మంచి ప్రాధాన్యత దక్కుతుతుందని ఆశించాము. కానీ పెనం మీద నుండి పొయ్యిలోకి చేనేత రంగాన్ని, నేత కార్మికులను చేస్తుంది అనుకోలేదు. నేత కార్మికుడు మరియు ఆ కుటుంబం రోజంతా కష్టపడితే అతని కనీస కూలీ 400 రూపాయలు మించదు. ఈ రోజుల్లో ప్రతి ఒక్క నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అందుతుంటే దానిని అందుకోలేక నేతన్న చతికిలపడి పోయి తను అర్థాకలితో ఉండటమే కాకుండా కుటుంబాన్ని కూడా పస్తులు ఉంచుతూ జీవితాన్ని వెల్లడిస్తుండు.ఈ పరిస్థితులలో చేనేత రంగానికి ,కార్మికులకు అండగా నిలబడి వారిని అదుకోవాల్సింది పోయి ఉన్న సంక్షేమ పథకాలను వారికి దూరం చేయడం అనేది వారి జీవితాలతో చెలగాటం అడుకోవటమే అవుతుంది.ఇప్పటికే రాష్టం లో అక్కడక్కడ నేత కార్మికులు సరిఅయిన వేతనం లభించక కుంటుంబాలను సాధలేక ఆత్మహత్య లు చేసుకుంటున్నారు.ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం చేనేత రంగానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపులు చూసి నేతన్నలు ఆందోళనతో దిక్కులేని వారయినారు. ఇప్పటికైనా ప్రభుత్వం నేతన్నల బాధలు వారు పడుతున్నా కష్టాలను చూసి ఉపాధి కల్పనే కాకుండా నూలు సబ్సిడీ పథకం,నేతన్నకు చేయూత త్రిఫ్ట్ పథకం,చేనేత భీమా పథకం, మగ్గాల ఆధునీకరణ పథకాల అమలు చేసే వారి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటున్నము. లేక పోతే భవిష్యత్తులో చేనేత రంగం అనేదే ప్రశ్నార్థకం అవుతుంది.ఎందుకంటే చేసిన పనికి సరైన గిట్టుబాటు రాక ప్రభుత్వం అందించే తోడ్పాటు, సంక్షేమ పథకాలు లేక వారు ఈ చేనేత వృత్తికి మనస్సు చంపుకుని దూరం అయ్యే ప్రమాదం ఉంది.అప్పుడు మనం ఎంతో ప్రాచీనమైన ఈ రంగం, దేశంలో వ్యవసాయం తరువాత రెండో అతిపెద్ద ఆధారిత రంగంగా చెప్పుకుం టున్న చేనేత కనుమరుగైపోవడం ఖాయం. అప్పుడు నేతన్నల పాపం ఉసురు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తప్పక తగులుతుంది. ప్రభుత్వం వెంటనే స్పందించి సరి అయిన నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాము.లేకపోతే జాతీయ చేనేత దినోత్సవం అయిన ఆగస్టు 7 దాకా చూసి రాష్ట్రంలో ఉన్న నేత కార్మికులందరం వివిధ సంఘాలు,సామాజిక సంఘాలు ,కలిసొచ్చి అందరి తో మా చేనేత రంగాన్ని కాపాడుకోవటం కోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని తెలియచేస్తమని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు వంగరీ సోమ కృష్ణ, మద్దూరి ఉమేష్, రాపోలు కొండయ్య,అక్కల ఉప్పలయ, వంగరీ రమేష్, కోక్కుల సోమనర్సయ్య, మద్దూరి శేఖర్, చిలుకమారి జయరాములు, వంగరీ కోటయ్య,కోట రాములు, వెంగలి పాండయ్య,మంచే అంబాదాస్,కోట సిద్ది రాములు, వెంగలి మధు, వంగరీ శ్రీను,కోమటి శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త బీజేపీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

**బీజేపీ రాష్ట్ర నాయకులు కుసుమ సతీష్**

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



బీజేపీ వర్ధన్నపేట మండల కార్యవర్గ సమావేశంను శనివారం బీజేపీ మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి అధ్యక్షతన ఇల్లంద గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ హాజరై, మాట్లాడుతూ.... గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం బిజెపి గ్రామస్థాయిలో బలపడుతుందని, ఈ కారణంగా రానున్న స్థానిక ఎన్నికలైన గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలలో మెజార్టీ సీట్లను గెలుచుకోవడమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. అధికార పార్టీ మద్దతుతో నిలబడే అభ్యర్థుల కన్నా బిజెపి పార్టీ మద్దతు నిలబడే అభ్యర్థులకే గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, కాబట్టి బిజెపిలోని బూత్ స్థాయి కార్యకర్త నుండి వివిధ హోదాలలో ఉన్న ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి క్రియాశీలకంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో మూడో సారి అధికారంలోకి వచ్చిన భారతీయ జనతా పార్టీ నరేంద్రమోడీ ప్రభుత్వం పార్టీలకతీతంగా బడుగు బలహీన వర్గాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి సంక్షేమ అభివృద్ధి పథకాలను క్రింది స్థాయి వరకు చేరే విధంగా అనేక పథకాలను రూపొందించి, ఎలాంటి పైరవీలు లేకుండా లబ్ధిదారునికి నేరుగా చేరే విధంగా పారదర్శకమైన పరిపాలన అందించడం జరుగుతుందని కొనియాడారు. ఈ సమావేశంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జడ సతీష్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంజా వెంకటేశ్వర్లు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ కుందూరు మహేందర్ రెడ్డి, సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ పోశాల సురేష్, మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ చీపురు వెంకటస్వామి, మండల ప్రధాన కార్యదర్శి డోలి సతీష్, సుభాష్, ఎల్లగౌడ్, నాళ్ళం సాయిలు, సిద్ధం శ్రీనివాస్, సట్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# గీతన్నల చైతన్య యాత్రను జయప్రదం చేయండి!

**చైతన్య యాత్ర పోస్టర్ ఆవిష్కరణ**

**కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మేకపోతుల వెంకటరమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



ఆగస్టు 2 నుండి 18 వరకు జరుగు అమరుల యాదిలో కార్యక్రమంలో భాగంగా అగష్టు 2 న బొల్లగాని పుల్లయ్య 36 వ వర్ధంతి నుండి 18 న జరిగే సర్వాయి పాపన్న 374 వ జయంతి వరకు అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర రాష్ట్ర వ్యాపితంగా నిర్వహిస్తున్నామని దీనికి అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మేకపోతుల వెంకటరమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు గీత కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఆగస్టు 2 నుండి 18 వరకు జరుగు అమరుల యాదిలో కార్యక్రమంలో భాగంగా సభలు, సమావేశాలు జరిపి అమరవీరుల త్యాగాలను నేటి తరానికి తెలుపాలని , బైక్ ర్యాలీ లు ,క్రీడలు ఆటల పోటీలు, రక్తదాన శిబిరాలు, వైద్య శిబిరాలు, పాటల పోటీలు, వ్యాస రచన పోటీలు, రోగులకు పండ్లు పంపిణీ తదితర కార్ర్యమాలు చేపట్టాలని సంఘం కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి చౌగాని సీతారాములు,రాష్ట్ర ఉపాధ్యక్షులు బాల్నె వెంకట మల్లయ్య, మడ్డి అంజిబాబు, పామనుగుల్ల అచ్చాలు, కుర్ర ఉప్పలయ్య ,యమగాని వెంకన్న ,బోడపట్ల సుదర్శన్, కొండా వెంకన్న, మెరుగు వీరస్వామి,అబ్బ గాని బిక్షం, కొండం కరుణాకర్ ,ఉప్పర గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# జడ్పిహెచ్ఎస్ లో బాలసభ

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి



తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో శనివారం నాడు బాలసభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుమలగిరి మున్సిపాలిటీ చైర్మన్ చాగంటి అనసూయ ముఖ్య అతిదిగా హాజరై ప్రసంగిస్తూ. విద్యార్థుల్లో దాగి ఉన్నటువంటి కలలను వెలికి తీయడానికి ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతి నాలుగవ శనివారం బాలసభ నిర్వహించడం జరుగుతుంది. విద్యార్థులు వారిలో దాగి ఉన్న కలలను ప్రదర్శించడం జరుగుతుంది. ఇందులో భాగంగా శనివారం నాడు తిరుమలగిరి పాఠశాలలో విద్యార్థులు జరుగుతున్నటువంటి మహిళ వివక్షత పైన మూఢాచారాలపైన నాటికలు నృత్యరూపకాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో తెలంగాణ సంస్కృతి బోనాలతో డప్పులు, కోలాటం, ప్రదర్శించారు. విద్యార్థులకు చదువుతో పాటు వాళ్ళలో ఉన్న కలలను వెలికి తీయడానికి ఇటువంటి కార్యక్రమాలు చేస్తామని దీనివలన విద్యార్థులు సర్వతోవికాసం పొందుతారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఎచ్ఎం దాస్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు సోమయ్య, యాదయ్య, శ్రీనివాసచారి, విజయలక్ష్మి, సత్తిరెడ్డి దుర్గాప్రసాద్, ఆసిఫ్, భానుప్రియ తదితరులు పాల్గొన్నారు.

# మూగజీవాన్ని కాపాడిన రిపోర్టర్

టైమ్స్ ఆఫ్ వార్త, నాగారం



గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో గాయాలపాలై పత్తి చేనులో పడి ఉన్న మూగజీవం నక్కను శనివారం ఉదయం గుర్తించిన స్థానిక రిపోర్టర్ వంగూరి అంజి మానవత్వంతో ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించి వారు వచ్చేంతవరకు దానిని కాపాడి ఫారెస్ట్ నాగారం సర్కిల్ ఎస్సై వెంకట్, బీట్ ఆఫీసర్ మురళి, వాచ్ వెంకన్నకు నక్కను అప్పజెప్పారు.అనంతరం మూగజీవాన్ని సూర్యాపేటకు తరలించి శస్త్ర చికిత్స నిర్వహించినట్లు తెలిపారు. వారి వెంట పోలీస్ కానిస్టేబుల్స్ వీరన్న, ఎల్లయ్య, శేఖర్, స్థానికులు తదితరులు ఉన్నారు.

# "మహిళా చట్టాలపై వెల్లివిరిసిన న్యాయ చైతన్యం"

**వేరు వేరు కార్యక్రమాల్లో పాల్గొన్న జడ్జీలు**

**సీనియర్ సివిల్ జడ్జి, సురేష్**

**ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మౌనిక**

**అదనపు జూనియర్ సివిల్ జడ్జి, తిరుపతి**

**పర్యవేక్షించిన ప్రిన్సిపల్ జిల్లా జడ్జి శ్రీ పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి




ఈరోజు జిల్లా కేంద్రంలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన న్యాయచైతన్య సదస్సులలో జడ్జీలు పాల్గొని మహిళా చట్టాలపై చైతన్యం కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా మొదటగా సీనియర్ సివిల్ జడ్జి మరియు సెక్రటరీ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, మహబూబాబాద్ వారు జైల్లో ఖైదీలతో న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో 85 మంది ఖైదీలు పాల్గొనడం జరిగింది. ఇదే రోజు జైల్లో ఖైదీలతో జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ అయిన మౌనిక జైల్ అదాలత్ నిర్వహించడం జరిగింది. ఈ జైల్ అదాలత్ లో 3 కేసులను సెట్ అప్ చేయడం జరిగింది. ఈ రోజే ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, శ్రీమతి పి మౌనికచే మహబూబాబాద్ జిల్లా కేంద్రం పరిధిలోని వెంకటేశ్వర స్వామి టెంపుల్ దగ్గర గల ప్రభుత్వ బాలికల ఫార్మసీ కళాశాలలో విద్యార్థినిలకు మహిళా చట్టాలపై న్యాయ చైతన్యం కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలికలకు POCSO చట్టం, బాల కార్మిక చట్టం, బాల్యవివాహాలు, మహిళల అక్రమ రవాణా మొదలైన ఆకృత్యాల గురించి సవివరంగా విద్యార్థినిలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాసరి నాగేశ్వర్రావు, కళాశాల ప్రిన్సిపల్ స్వప్నారెడ్డి పాల్గొన్నారు.జిల్లా పరిషత్తు హైస్కూల్, తాళ్లపూసపల్లిలో జరిగిన మరొక న్యాయచైతన్య సదస్సులోఅదనపు అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ అయిన తిరుపతి పాల్గొని మహిళా చట్టాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్,మురళీధర్ రాజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య పాల్గొని కార్యక్రమాన్ని విజవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలన్నింటిని గౌరవ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి అయిన శ్రీ పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్ పర్యవేక్షించారు.



## రైతుల పంటల వివరాలను అడిగి తెలుసుకుంటున్న నాగారం క్లస్టర్ ఏఈఓ సాయిరాజ్

టైమ్స్ ఆఫ్ వార్త, నాగారం




మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామపంచాయతీలో శనివారం గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్నటువంటి రైతుల వ్యవసాయ భూముల పంటల వివరాలు తెలుసుకుంటున్న నాగారం క్లస్టర్ ఏఈఓ సాయిరాజ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్నటువంటి వ్యవసాయ భూములలో మెట్ట ప్రాంతంలో ఏఏ చిరుధాన్యాల పంటలను వేశారో తెలుసుకుంటున్నామని అన్నారు. మాగాణి భూములలో దొడ్డురకం, సన్నరకం, వరి ధాన్యాల వివరాలను రైతులను తెలుసుకుంటూ క్రాప్ రిజిస్టర్ లో నమోదు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. కొత్తగా వచ్చిన పాసుబుక్ రైతులకు రైతు భీమా (ఇన్సూరెన్స్) చేసుకొనుటకు కావలసిన పట్టాదారుపాసుబుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్, ఇవ్వాల్సిందిగా కోరారు. అదేవిధంగా రైతు రుణమాఫీ వివరాలను రైతులు అడగగా దానికి సంబంధించిన వివరాలను రైతులకు ఋణ మాఫీ అయిందా, కాలేదా, అనే విషయాన్ని కూడా వెంటనే రైతులకు తెలియజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు తడకమల్ల నాగమల్లయ్య, జాటోత్ నరేష్, మల్లెపాక గిరిబాబు, పందిరి మధుకర్, కొప్పుల ప్రకాశ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల సత్వర స్పందనతో విద్యుత్ సరఫరా

### అధికారులను అభినందించిన గ్రామస్తులు

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:





విద్యుత్ అధికారుల సత్వర స్పందనతో అంధకారం తొలగి వెలుగుల ప్రసారం. అల్పపీడనం ప్రభావంతో గత కొద్ది రోజులుగా ఇటీవల కురుస్తున్న వర్షాలకు వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో శుక్రవారం రాత్రి గృహ వినియోగ దారులకు కరెంటు సరఫరా చేసే నియంత్రిక (ట్రాన్స్ ఫార్మర్) కాలి పోయింది. రాత్రి కావడంతో గ్రామం అంధకారంలోకి వెళ్ళింది. చీకటికి తోడు ముసురు వర్షం కురుస్తుండడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతూ.. విద్యుత్ అధికారులకు తెలపడంతో వెంటనే వర్ధన్నపేట విద్యుత్ అధికారి ఏఈ తరుణ్ కుమార్ స్పందించి, శుక్రవారం అర్ధరాత్రి ఐనా ప్రజల సౌకర్యార్థం రాత్రి విద్యుత్ సరఫరా నియంత్రికను తెప్పించి, తన విద్యుత్ సిబ్బంది సహాయంతో విద్యుత్ ను పునరుద్ధరించారు. దీంతో గ్రామ ప్రజలు విద్యుత్ అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్ మెన్ దీకొండ లక్ష్మి నారాయణ, జే.ఎల్.ఎం. బీ.సుమన్, వై.రమేష్, కె.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ సిటీ కాదు.. ఒరిజినల్ సిటీ..


(మొదటి పేజీ తరువాయి)..

ఉంటుందో అక్కడ కావాలని చెప్పారు. అందుకే ఫేజ్-2 కింద మెట్రోను రీడిజైన్ చేశామన్నారు. నాగోల్- ఎల్బీ నగర్-ఓవైసీ అస్పత్రి-చాంద్రాయణగుట్ట లైన్లో మెట్రోను శంషాబాద్ విమానాశ్రయానికి తీసుకెళుతున్నట్టు తెలిపారు. ఎల్బీనగర్ నుంచి హయత్నగర్, బీహెచ్ఈఎల్ నుంచి రామచంద్రాపురం, ఫైనాన్సియల్ జిల్లా నుంచి కోకాపేట్ నియోపోలీస్ వరకు విస్తరించనున్నట్టు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యం(జేవీ) మోడల్లో చేపడతామని ప్రకటించారు. నిధులను కేంద్రం 15 శాతం, రాష్ట్రం 35 శాతం, రుణాలు 45 శాతం, పీపీ మోడల్లో ఐదు శాతం సేకరిస్తామని వివరించారు.

### స్వర్గం చూపించారు..నిధుల్విలేదు

### బీఆర్ఎస్పై అక్బరుద్దీన్ దాడి

ఓల్డ్సిటీని అది చేస్తాం, ఇది చేస్తాం అని చెప్పి మాజీ సీఎం కేసీఆర్ స్వర్గం చూపించారనీ, నిధులు మాత్రం ఇవ్వలేదని ఎంఐఎం శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ విమర్శించారు. సీఎం మాట్లాడిన అనంతరం చర్చ కొనసాగిస్తూ బీఆర్ఎస్పై విమర్శలు చేశారు. గత ప్రభుత్వం హైటెక్సిటీనీ,



గచ్చిబౌలీని అభివృద్ధి చేసిందనీ, కానీ పాతబస్తీని పట్టించుకోలేదని వ్యాఖ్యానించారు. ఎన్నిసార్లు కోరినా పాతబస్తీ అభివృద్ధికి నిధులు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో ఉన్న వక్ఫ్ బోర్డు భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని చెప్పారు. గత ప్రభుత్వంతో దోస్తీ చేశామనీ, ప్రస్తుత ప్రభుత్వంతో కూడా దోస్తీ చేస్తామన్నారు. వక్ఫ్ బోర్డు భూములను కాపాడాలని కోరారు. బీఆర్ఎస్ సర్కారు స్వర్గాన్ని చూపించిందనీ, నిధుల్వికుండా చేతులేత్తేసిందన్నారు. బడ్జెట్లో అనేక లోపాలు ఉన్నాయని చెప్పారు. సంఖ్యలు ఒక్కో నివేదికలో ఒక్కోలా పేర్కొనడాన్ని తప్పుబట్టారు. దీనికి బాధ్యులు ఎవరు ? ఎవరు తయారుచేశారని ప్రశ్నించారు. తమ ఎమ్మెల్యేల బృందం బడ్జెట్ను 18 నుంచి 20 గంటల మేర అధ్యయనం చేసినట్టు చెప్పారు. మోడీ నోట్లను రద్దుచేసి జనాన్ని లైన్లల్లో నిలబెట్టారనీ, మీరు కూడా అలాగే చేస్తారా అని అడిగారు. ఎస్సీ, ఎస్టీల నిధులను మళ్లించి మైనార్టీలకు ఇస్తున్నారనే ప్రచారం మీడియాలో జరుగుతున్నదన్నారు. దూరదర్శన్లో కూడా ఈ వార్తలు వచ్చాయని చెప్పారు. వెంటనే ఖండించాలని సూచించారు. బీసీలు ఎప్పుడూ నిర్లక్ష్యానికి గురవుతున్నారనీ, వారికి నిధులను కేటాయించాలని చెప్పారు. అదానికి పాత బస్తీ బిల్లుల వసూళ్ల కాంట్రాక్టును ఇస్తామని దావోస్లో ప్రకటించడాన్ని తప్పుబట్టారు. అది జరిగేది కాదన్నారు. రూ.40 వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, బడ్జెట్లో ప్రస్తావించలేదన్నారు. దీనికి మంత్రి శ్రీధర్బాబు వివరణ ఇస్తూ ఫిబ్రవరిలో జరిగిన ఓటాన్ అకౌంట్లో పేర్కొన్నట్టు తెలిపారు. బీజేపీ సభ్యులు ప్రజలను విభజించడం సరికాదన్నారు. సభను పక్కదారి పట్టించొద్దన్నారు. లౌకికవాదాన్ని కాంగ్రెస్ నమ్ముతుందనీ, తమ పాలనా అలాగే సాగుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అందరికి సమానంగా అమలుచేస్తుందని చెప్పారు. కులగణన జరిగితే, ఆమేరకు నిధుల కేటాయింపు ఉంటుందన్నారు. వ్యవస్థలను బలోపేతం చేసేందుకు కృషిచేస్తామన్నారు.

# దశ దిశలేని కాంగ్రెస్ పాలన..

(మొదటి పేజీ తరువాయి)..

ఇస్తామన్న కాంగ్రెస్ హామీ నాలుకపై మాత్రమే ఉందని హరీశ్రావు అన్నారు. వాస్తవాల విస్మరణ, అవాస్తవాల విస్తరణలా బడ్జెట్ ఉందన్నారు. “2023-24లో కేంద్రం నుంచి రూ.9729 కోట్ల గ్రాంట్లు వస్తే.. ఈ బడ్జెట్లో రూ.21,636 కోట్లు పెట్టారు. కేంద్ర ప్రాయోజిత పథకాల నుంచి అదనంగా రూ.12 వేల కోట్లు ఏ విధంగా వస్తాయని పెట్టారు?”అని ప్రశ్నించారు.

### రియల్ ఎస్టేట్ రంగం కుదేలు..

కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి వల్ల రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలయిందని హరీశ్రావు ఆరోపించారు. “రిజిస్ట్రేషన్ల ఆదాయం గతేడాది రూ.14,295 కోట్లు వస్తే.. ఈ ఏడాది రూ.18,225 కోట్లు వస్తుందని పెట్టారు. ఎలా వస్తుంది? ఎక్సైజ్ ఆదాయం 2023-24లో రూ.19,784 కోట్లు వచ్చింది.. 2024-25లో రూ. 24వేల కోట్లు ఎక్సైజ్ ఆదాయం వస్తుందని చూపించారు. ఆ రోజు గ్రామానికో బెల్ట్షాపు పెట్టామని మీరే చెప్పారు. ఇప్పుడు గల్లీకో బెల్టు షాపు పెడతారా? రూ.24 వేల కోట్లను భూముల అమ్మకం ద్వారా సాధిస్తామని బడ్జెట్లో పెట్టారు. అదనంగా రూ.14 వేల కోట్లను సమీకరిస్తామని చెప్పారు. గతంలో భూముల అమ్మకం వద్దని మీరే చెప్పారు. ఇదేం ద్వంద్వ వైఖరి?” అని హరీశ్రావు ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 6,71,757 కోట్లు అప్పు చేసిందని పదే పదే అంటున్నారని, అయితే.. అప్పులు మాత్రమే కాకుండా తాము సృష్టించిన ఆస్తులు కూడా చూడాలని హరీశ్రావు అన్నారు. “ప్రభుత్వం కట్టాల్సిన అవసరం లేని అప్పులు తీసేస్తే.. మిగిలే అప్పు రూ.5,16,881 కోట్లు మాత్రమే. రాష్ట్రం ఏర్పడే నాటికి వారసత్వంగా సంక్రమించిన అప్పు, తెలంగాణ ఏర్పడక ముందు ఎస్పీవీల ద్వారా గత ప్రభుత్వాలు చేసిన అప్పు.. అన్నీ తీసివేస్తే మేం చేసిన అప్పు రూ.4,26,499 కోట్లు మాత్రమే. పైగా డిస్కమ్ల అప్పులు రూ.9 వేల కోట్లు అదనంగా పడ్డాయి. కానీ, తొమ్మిదినరేళ్ల కాలంలో రూ.లక్షల కోట్లు ఆస్తులను కూడా సమకూర్చామనే వాస్తవాలను గుర్తించాలి” అని హరీశ్రావు అన్నారు.

### అదనపు వనరుల సమీకరణలో గోప్యమెందుకు?

బడ్జెట్లో పేర్కొన్నట్లుగా ప్రభుత్వానికి అదనంగా పన్నేతర ఆదాయం రూ.11,389 కోట్లు ఏ విధంగా సాధ్యమవుతుందని హరీశ్రావు ప్రశ్నించారు. రుణమాఫీ విషయంలో పూటకో మాట చెప్పారని విమర్శించారు. డిసెంబరు 9న రుణమాఫీ చేస్తామని చెప్పి.. 8 నెలల వడ్డీని రైతులే కట్టుకోవాలని చెప్పడం దుర్మార్గమన్నారు. బతుకమ్మ చీరలను కట్టుకోకుండా పంట పొలాల్లో కడుతున్నారంటూ చేసిన వ్యాఖ్యలపై మహిళలకు సీఎం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గ్రూప్-2 వాయిదా వేయాలని కోరిన వారిని సీఎం సన్నాసులు అని అన్నారని, తిరిగి ఎలా వాయిదా వేశారని ప్రశ్నించారు. సీఎం స్థాయిలో బాధ్యతాయుతంగా మాట్లాడాలన్నారు. తాము మాట్లాడేటప్పుడు టీవీ స్క్రీన్లో చూపించడంలేదని ఆక్షేపించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జోక్యం చేసుకుంటూ.. పదేళ్లు రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం చేసి, రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి, నెలనెలా ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితికి తీసుకొచ్చారని ఆరోపించారు. ఇప్పుడే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గాడిలో పెట్టామని, బడ్జెట్ను ప్రజలంతా హర్షిస్తుంటే హరీశ్రావుకు కంటగింపుగా మారిందన్నారు. ఎక్సైజ్లో దొరికినంత దోచుకున్నారని, టానిక్ లాంటి షాపులు పెట్టి, వేలం ద్వారా కాకుండా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని కొద్దిమందికి వచ్చేలా చేశారని ఆరోపించారు.

### కాంగ్రెస్ అంటేనే ధోకా పార్టీ

కాంగ్రెస్ పార్టీ అంటేనే పెద్ద ధోకా పార్టీ అని హరీశ్రావు ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన 8 నెలల్లో పలు ధోకాలు చేసిందని ఆరోపించారు. ఓట్-ఆన్-అకౌంట్ బడ్జెట్లో ఆరు గ్యారెంటీలకు రూ.53 వేల కోట్లు పెట్టి తాజా బడ్జెట్లో రూ.47 వేల కోట్లకు తగ్గించారన్నారు. మహాలక్ష్మి పథకానికి బడ్జెట్లో నిధులు కేటాయించలేదని, రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకంలో అనేక ఆంక్షలు పెట్టారని విమర్శించారు.

## నీతి ఆయోగ్ మీటింగ్కు 10 రాష్ట్రాల సిఎంలు డుమ్మా..

**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన నీతి ఆయోగ్ 9వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో దాదాపు 10 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు పాల్గొనలేదని నీతి ఆయోగ్ సిఇఓ బివిఆర్ సుబ్రహ్మణ్యం శనివారం తెలిపారు. ముఖ్యమంత్రులు, కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు మొత్తం 26 మంది సమావేశానికి హాజరయ్యారని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆయన వెల్లడించారు. సమావేశానికి హాజరుకాని రాష్ట్రాలలో కేరళ, తమిళనాడు, కర్నాటక, తెలంగాణ, బీహార్, ఢల్లీ, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, జారండ్, పుదుచ్చేరి(యుటి) ఉన్నాయని ఆయన తెలిపారు. సమావేశానికి హాజరుకాకపోవడం వల్ల వారికే నష్టమని కూడా ఆయన వ్యాఖ్యానించారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సమావేశం నుంచి వాకౌట్ చేయడం గురించి విలేకరులు ప్రశ్నించగా రాష్ట్రాల అక్షర క్రమంలో పశ్చిమ బెంగాల్కు భోజన విరామం అనంతరం మాట్లాడే అవకాశం ఉన్నప్పటికీ మమతా బెనర్జీ అభ్యర్థనను మన్నించి ఆమెకు భోజన విరామానికి ముందే మాట్లాడే అవకాశం కల్పించామని సిఇఓ తెలిపారు. ఆమెకు ఇచ్చిన సమయం ముగియడంతో రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ కేవలం మైక్పై చిన్నగా కొట్టారని, వెంటనే ఆమె మాట్లాడడం నిలిపివేసి బయటకు వెళ్లిపోయారని ఆయన వివరించారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన అధికారులు మాత్రం సమావేశంలోనే కొనసాగారని ఆయన తెలిపారు. బీహార్ గురించి జవాబిస్తూ రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాలు ఉండడంతో నితీష్ కుమార్ నీతి ఆయోగ్ సమావేశానికి రాలేకపోయారని సిఇఓ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ సమావేశంలో చేసిన ప్రసంగాన్ని ప్రస్తావిస్తూ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి(ఎఫ్డిఐ) కోసం రాష్ట్రాలు పోటీపడాలని, దీని వల్ల పెట్టుబడులు అన్ని రాష్ట్రాలకు ముఖ్యంగా ఎక్కువ విజయం సాధించలేని రాష్ట్రాలకు చేరుతాయని మోడీ అన్నారని నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ బేరీ విలేకరులకు తెలిపారు. జనాభా నియంత్రణ, సున్నా పేదరికం భావన గురించి కూడా సమావేశంలో చర్చించినట్లు ఆయన తెలిపారు. జిల్లాలపై రాష్ట్రాలు మరింతగా ఖర్చు పెట్టాలని ప్రధాని కోరినట్లు సుబ్రహ్మణ్యం తెలిపారు. దీని వల్ల జిల్లాలు ప్రగతి చోదక శక్తులుగా మారతాయని ప్రధాని అభిప్రాయపడినట్లు ఆయన చెప్పారు. కొన్ని రాష్ట్రాలు చేసిన సున్నా పేదరికం యోచనను ప్రధాని ప్రశంసించారని, గ్రామస్థాయిలో దీన్ని తీసుకువెళ్లాలని ఆయన సూచించారని సిఇఓ తెలిపారు. మదింపు అనంతరం పేదరిక రహిత గ్రామంగా గామాలను ప్రకించాలని మోడీ రాష్ట్రాలకు సూచించినట్లు ఆయన తెలిపారు.

# వికసిత్ భారత్లో రాష్ట్రాలే కీలకం

(మొదటి పేజీ తరువాయి)..

అంతర్జాతీయ పెట్టుబడులకు అనుకూలంగా మన విధానాలు కూడా, మార్చుకోవాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు.

### ఎన్డీఏ ముఖ్యమంత్రులు నితీష్ కుమార్, రంగస్వామి డుమ్మా

ఈ సమావేశానికి కేంద్రంలో అధికార ఎన్డీఏ కూటమికి చెందిన ఇద్దరు ముఖ్యమంత్రులు బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, పుదిచ్చేరి ముఖ్యమంత్రి ఎన్. రంగస్వామి డుమ్మాకొట్టారు. అయితే పుదిచ్చేరి ముఖ్యమంత్రి ఎన్.రంగస్వామి అసెంబ్లీ సమావేశాల నిర్వహణ వల్ల హాజరు కాలేదని చెబుతున్నారు. అయితే పుదుచ్చేరి అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 31న ప్రారంభం కానున్నాయి. జేడీయూ చీఫ్, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ వ్యవహారశైలి దేశ రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశమవుతోంది. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న నితీష్ కుమార్ నిటి ఆయోగ్ సమావేశానికి డుమ్మా కొట్టడంపై చర్చలు జరుగుతున్నాయి. బీహార్ తరపున డిప్యూటీ సీఎంలు సామ్రాట్ చౌదరి, విజరు కుమార్ సిన్హా హాజరయ్యారు. బీహార్కు కేంద్రం ప్రత్యేక హెూదా కల్పించకపోవడమే ఇందుకు కారణంగా చెప్పుకుంటున్నారు. తమ డిమాండ్ను తిరస్కరించడానికి నిరసనగా, సీఎం నితీష్ కీలక భేటీని బారుకాట్ చేసినట్లుగా తెలుస్తోంది.

### బెంగాల్ సీఎం మమత వాకౌట్

శనివారం నాటి సమావేశంలో ఊహించని పరిణామం చోటు చేసుకుంది. సమావేశం నుంచి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వాకౌట్ చేశారు. ఈ సమావేశంలో బెంగాల్కు కేంద్ర నిధులు నిరాకరించిన అంశాన్ని ప్రస్తావిస్తున్న సమయంలో తన మైక్ను మ్యూట్ చేసినట్టు మమత ఆరోపించారు. ఐదు నిమిషాలకు మించి మాట్లాడేందుకు అనుమతించలేదని ఆగ్రహం



వ్యక్తం చేశారు. అందుకే భేటీ నుంచి వాకౌట్ చేసినట్టు తెలిపారు. సమావేశం నుంచి వాకౌట్ చేసి బయటకు వచ్చిన మమతా బెనర్జీ మీడియాతో మాట్లాడుతూ ‘నాకు ఐదు నిమిషాలు మాత్రమే మాట్లాడేందుకు అనుమతించారు. పశ్చిమ బెంగాల్కు కేంద్రం నిధులు ఇవ్వడం లేదని సమావేశంలో ప్రస్తావించాను. కేంద్ర బడ్జెట్లో పశ్చిమ బెంగాల్పై వివక్ష చూపారని, రాష్ట్రానికి నిధులు కేటాయించాలని మాట్లాడటం ప్రారంభించాను. అంతే నామైక్ను ఆపేశారు. నాకంటే ముందు చాలా మంది మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, అస్సాం సీఎం హిమంత్ బిశ్వాస్ శర్మలకు 20 నిమిషాలు సుదీర్ఘంగా మాట్లాడే అవకాశం ఇచ్చారు. నాకు మాత్రం ఐదు నిమిషాలే మాట్లాడేందుకు అనుమతించారు. ఇందుకు నిరసనగా నేను సమావేశం నుంచి బయటకు వచ్చేశాను. బడ్జెట్ పూర్తి రాజకీయంగా ఉంది. ప్రతిపక్షాల నుంచి నేను ఒక్కదాన్నే ఈ సమావేశంలో పాల్గొన్నప్పటికీ నన్ను మాట్లాడనివ్వకపోవడం అవమానకరం. ఈ చర్య ప్రాంతీయ పార్టీలను అవమానించడం కిందకే వస్తుంది. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మైక్ కట్ చేయడమే కో ఆపరేటివ్ ఫెడరలిజమా? అని ప్రశ్నించారు. ఒక ముఖ్యమంత్రిని ఇలాగేనా గౌరవించేది, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలు కూడా భాగమేనని బీజేపీ గుర్తించాలని అన్నారు. ప్రతిపక్షాలను శత్రువులుగా చూడకూడదని హితవు పలికారు. కోఆపరేటివ్ ఫెడరలిజం మనుగడ సాగించాలంటే చర్చలకు అవకాశం ఉండాలని, భిన్నాభిప్రాయాలను గౌరవించాలని స్టాలిన్ పేర్కొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ నిబంధనను తొలగించాలి

### బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తూళ్ళ కుమారస్వామి

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్న వారికి స్థానిక ఎన్నికల్లో పోటీకి అవకాశం కల్పించాలని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తూళ్ళ కుమారస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో స్థానిక ఎన్నికల్లో ఎక్కువ మంది పిల్లలు ఉన్న అభ్యర్థులను పోటీకి అవకాశం కల్పించారని, తెలంగాణ రాష్ట్రంలోనూ మున్సిపల్ ఎన్నికల్లో ఈ పరిమితిని తొలగించాలని గుర్తు చేశారు. ప్రభుత్వం స్పందించి పంచాయతీరాజ్ ఎన్నికల్లో కూడా ఈ నిబంధన తొలగించాలని కోరారు.

# మహిళా నక్సలైట్ లొంగుబాటు

**కబిర్ధామ్ (ఛత్తీస్గఢ్):** మూడు రాష్ట్రాల్లో తనపై రూ.13 లక్షల రివార్డు ఉన్న మహిళా నక్సలైట్ హిడ్మె కొవాసి అలియాస్ రణిత (22) శనివారం కబిర్ధామ్ జిల్లాలో పోలీస్ అధికారుల ఎదుట లొంగిపోయింది. మావోయిస్ట్ ఎంఎంసి జోనల్ కమిటీ, గొండియారాజనందిగావ్ బాలఘాట్ (జిఆర్బి)డివిజన్స్ తండా/మలజ్ఖండ్ ఏరియా కమిటీ మెంబర్ (ఎసిఎం) అయిన ఆమె చాలా చురుకుగా నక్సల్స్ కార్యకలాపాలు సాగించినట్టు పోలీస్ అధికారులు తెలిపారు. ఛత్తీస్గఢ్, మహారాష్ట్రల్లో రూ.5 లక్షల వంతున, మధ్యప్రదేశ్లో రూ.3 లక్షల వంతున ఆమెపై రివార్డు ప్రకటించి ఉంది. సీనియర్ నక్సల్స్ సాగించిన అరాచకాలకు , శుష్క మావో సిద్ధాంతానికి విసుగెత్తి ఆయుధాలు విసర్జించినట్టు ఆమె చెప్పిందని అధికారులు పేర్కొన్నారు. ఆమెకు రూ. 25,000 వరకు ఆర్థిక సాయం అందుతుందని . రాష్ట్ర పునరావాస విధానం కింద ఇతన సౌకర్యాలు సమకూర్చడమవుతుందని చెప్పారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066